- aruhi group
www.mahaaprabha.com


# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
తెలుగు దినపత్రిక
ఆదివారం
30-08-2026
సంపుటి : 01 సంచిక :159 పేజీలు : 08 వెల : ₹5/-
తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.
Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE159 NAMASTEY MAHAAPRABHA



Mr.NAKKA RAJU
Chairman of Mahaaprabha

## సీఎంలు బంగారం... ఎమ్మెల్యేలు బ్యాడ్..!



03

- యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో సర్వేలు వెల్లడి
- యోగి సర్కారుపై 41.8 శాతం ఓటర్లు సంతృప్తి
- యూపీ ఎమ్మెల్యేలపై 49 శాతం అసంతృప్తి
- మళ్లీ సీఎంగా యోగికి 43 శాతం మద్దతు
- పంజాబ్‌లో మాన్ సర్కారుపై 40 శాతం సంతృప్తి
- ఎమ్మెల్యేలపై 45.3 శాతం అసంతృప్తి
- మళ్లీ సీఎంగా మాన్ వైపు పంజాబ్ ఓటర్లు మొగ్గు
- ఉత్తరాఖండ్‌లో సగం మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి
- వచ్చే ఏడాది మూడు రాష్ట్రాలకు ఎన్నికలు

## నేపాల్‌లో హృదయ విదారకం




03

- బురద మేటలు.. ఆరని కన్నీళ్లు!
- ఒక్కొక్కరిది ఒక్కోవిషాద గాథ
- వరద మృతులు 682
- 2,426 మంది గల్లంతు
- పునర్ నిర్మాణానికి 5 బిలియన్ డాలర్లు
- భారత్, చైనాలు సాయం చేయాలి
- నేపాల్ ఆర్థిక మంత్రి అభ్యర్థన

# సర్ గడువు పెంచండి

**నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు అదనంగా నాలుగు వారాల సమయం ఇవ్వండి**

- సుమారు 93 లక్షల మంది ఓటర్లకు తాకీదులు జారీ చేయాల్సిన పరిస్థితి
- నోటీసులు ఇవ్వకుండా ఓట్లు తొలగించొద్దు
- గ్రామాల్లో ముసాయిదా ఓటరు జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలి
- అర్హులైన ఒక్కరి పేరునూ తొలగించొద్దు
- 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి లేఖ





హైదరాబాద్-29ఆగస్ట్ (మహాప్రభ ).
రాష్ట్రంలో 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఆర్ఆర్) కారణంగా అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు తొలగించకుండా చూడాలని, అలాగే అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకుండదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ముఖ్యమంత్రి లేఖ రాశారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించే గడువును పొడిగించడంతో పాటు ఓటర్లకు తగిన సమయం, అవసరమైన సహాయం అందించేలా విధానపరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో సిఎం -మిగతా 3 లో



03

## సినీ కార్మికులకు ఏఐ దెబ్బ


- జూనియర్ ఆర్టిస్టుల అవకాశాలను మింగేస్తున్న ఏఐ
- 300 మంది అవసరమైన సీన్‌కు 60 మందితోనే షూటింగ్
- డిజిటల్ జనసమూహాలతో పెరుగుతున్న వీఎఫ్ఎక్స్ వినియోగం
- రోజువారీ కూలీపై ఆధారపడే సినీ కార్మికులకు కొత్త కష్టం
- చిన్న పాత్రలే పెద్ద నటులుగా ఎదిగే మార్గానికి ముప్పు
- 'రామాయణ' ట్రైలర్‌తో వెలుగులోకి వచ్చిన డిజిటల్ క్రౌడ్
- తెరపై జనసందోహం.. సెట్లో మాత్రం కొద్దిమందే
- టెక్నాలజీ మార్పులతో ఉపాధి కోల్పోయే భయం



## ప్రాణహితకు పునరుజ్జీవం

- సెప్టెంబర్ 1న ఢిల్లీలో తెలంగాణ--మహారాష్ట్ర కీలక అంతర్రాష్ట్ర చర్చలు
- సీడబ్ల్యూసీ చైర్మెన్ నేతృత్వంలో జల సంప్రదింపులు
- 152 మీటర్ల ఎత్తు సాధ్యమైతే సుందిళ్లకు 80 టీఎంసీల ప్రాణహిత జలాలు
- ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డిలో కోల్పోయిన ఆయకట్టుకు భరోసా
- రాష్ట్ర జల ప్రయోజనాల పరిరక్షణలో రాజీ లేదు : మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ -29ఆగస్ట్ (మహాప్రభ ).
డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పునరుజ్జీ వింపజేసి, అసలు పథకంలో తెలంగాణ రైతాంగానికి ఉద్దేశించిన సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై 152 మీటర్ల స్థాయిలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి సాధించడమే తెలంగాణ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు 80 -మిగతా 3 లో



## 7 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు


- సభ్యులకు కార్యదర్శుల నుంచి ప్రత్యేక లేఖలు
- వారం రోజులపాటు సమావేశాలు నిర్వహించే అవకాశం
- బీఏసీ భేటీలో సమావేశాల వ్యవధిపై నిర్ణయం
- సర్కారును ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాల వ్యూహం
- ప్రతిపక్షాల విమర్శలకు సభా వేదికగా బదులివ్వనున్న అధికారపక్షం
- సమావేశాలకు ముందే మరోసారి మంత్రివర్గ భేటీ
- అసెంబ్లీ భవన మరమ్మతులు ముమ్మరం
- పార్లమెంటు సెంట్రల్ హాల్ తరహాలో కొత్త ఏర్పాట్లు

హైదరాబాద్ -29ఆగస్ట్ (మహాప్రభ ).
రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు సెప్టెంబరు 7 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు కార్యదర్శులు శాసనస భ్యులు, శాసనమండలి సభ్యులకు ప్రత్యేకంగా లేఖలు రాశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సభ్యులకు సమాచారం పంపారు. వర్షాకాల సీజన్ ఎన్ని రోజులు సమావేశాలు జరపాలనే విషయమై బీఏసీ సమావేశంలో నిర్ణయిస్తారు. ఎనిమిదో విడతకు సంబంధించి రెండో సమావేశాలు కావడం గమనార్హం. ఈ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకోవడంతో సమావేశాలను -మిగతా 3 లో


## ఖర్గే ర్యాలీ చేసిన ప్రదేశంలో శుద్ధి

- అంటరానితనానికి నిదర్శనమన్న కాంగ్రెస్ అగ్రనేత
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరిపై తీవ్ర విమర్శలు
- ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టాలని డిమాండ్
- నిందితులపై చర్యలకు ప్రధాని చొరవ చూపాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరిన రాహుల్
- చర్యలు లేకుంటే మరింత తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరిక

న్యూఢిల్లీ -29ఆగస్ట్ (మహాప్రభ ).
కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఒక ర్యాలీ కోసం ఖర్గే పాల్గొన్న వేదికను శుభ్రం చేయడాన్ని రాహుల్ తప్పుబట్టారు. అలా చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. -మిగతా 3 లో









03

## ఉక్రెయిన్‌పై రష్యా దాడి

- డ్రోన్ దాడితో భారీ విధ్వంసం
- కీవ్ ప్రాంతంలో 37 మంది మృతి, 42 మందికి గాయాలు
- పిల్లలు సహా వందల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- నివాస భవనాలు, దుకాణాలు, వాహనాలకు తీవ్ర నష్టం
- రష్యాకు శిక్ష తప్పదని జెలెన్‌స్కీ హెచ్చరిక
- అత్యవసర సహాయక చర్యలు ని ముమ్మరం చేసిన ఉక్రెయిన్ ప్రభుత్వం

# సీఎంతో విభేదాల్లేవ్

**రాహుల్‌ను ప్రధానిని చేయడమే మా ఇద్దరి లక్ష్యం**

- సీఎంపై సుస్మిత వ్యాఖ్యలు బాధ కలిగించాయి
- కొండా సురేఖ, చిన్నారెడ్డిపై నిర్ణయం అధిష్టానానిదే
- మీడియా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్



హైదరాబాద్, -29ఆగస్ట్ (మహాప్రభ ).
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు విభేదాలు లేవని, ఇద్దరం సమన్వయంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నదే ఇద్దరి లక్ష్యమని చెప్పారు. సీఎంపై కొండా సురేఖ కూతురు సుస్మిత పటేల్ చేసిన విమర్శలు తనకు బాధ కలిగించాయని వ్యాఖ్యానించారు. మంత్రి కొండా సురేఖ, పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ అన్ని కోణాల్లో పరిశీలించి -మిగతా 3 లో


# 97 ఏళ్ల బామ్మ.. ఓ యోధురాలు



**కాట్మాండు-29ఆగస్ట్ (మహాప్రభ ).**
నేపాల్ వరదల్లో.. బురద నుంచి ఓ బామ్మను రక్షించిన ఫోటోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. బురదమయం అయిన ఆ బామ్మను జేసీబీ మెషీన్‌లో తీసుకెళ్లిన దశ్యాలను యావత్ ప్రపంచం వీక్షించింది. అయితే ఆమె ఎవరో తెలిసిపోయింది. ఆ బామ్మ వయసు 97 ఏళ్లు. ఆమె పేరు గునా మాయా బోహరా. నేపాల్ జల ప్రళయానికి ఆ వృద్ధరాలు సజీవ సాక్ష్యం. బుధవారం నాటి విలయంలో వందల సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. కానీ ఈ 97 ఏళ్ల బామ్మ ఆయుష్షు మాత్రం ఇంకా ఉంది. ఆమెతో ఉన్న వాళ్లు కొందరు మరణించారు. కానీ బురదలో ఇరుక్కున్న బామ్మ మాత్రం సజీవంగా బయటకు వచ్చింది.బామ్మను కాపాడేందుకు భారీ ఆపరేషన్ చేపట్టారు. గునా మాయా బోహరా మనవడు దీపక్ మోహరా మీడియాతో మాట్టాడాడు. యుద్ధం నుంచి విజేతగా తిరిగివచ్చిన ఓ యోధురాలిగా తన బామ్మ ఉన్నట్లు పేర్కొన్నాడు. ఓ అంతర్జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఆ బామ్మను రక్షించుకునేందుకు దీపక్ బోహరా కాట్మాండు నుంచి త్రిశూలీ ప్రాంతానికి చేరుకున్నాడు. బురదలో చిక్కుకున్న ఆ వృద్ధురాలిని రక్షించేందుకు కనీసం 4 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చిందని అతను చెప్పాడు.

# ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద ఆయిల్ డీల్..

వెనిజువెలాతో ఒప్పందంపై ట్రంప్ ప్రకటన



**న్యూయార్క్ -29ఆగస్ట్ (మహాప్రభ ).**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద ఇంధన ఒప్పందం కుదిరినట్లు ఆయన పేర్కొన్నారు. వెనిజువెలా దేశంతో ఆ డీల్ కుదిరినట్లు వెల్లడించారు. ట్రుత్ సోషల్ అకౌంట్‌లో ఆయన ఈ ప్రకటన చేశారు. ఒకవేళ అన్నీ అనుకూలిస్తే దక్షిణ అమెరికా దేశంలోని ఇంధన నిక్షేపాలను అమెరికా వినియోగించుకోనున్నట్లు చెప్పారు. విదేశాంగ మంత్రి మార్కో రూబియా, రక్షణ మంత్రి పీట్ హేగ్సేత్, వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగేజ్ చర్చల్లో ఆ డీల్ కుదిరినట్లు పేర్కొన్నారుఈ డీల్‌లో భాగంగా 17 ఆయిల్ ఫీల్డ్స్‌ను డెవలప్ చేయనున్నట్లు వెనిజువెలా అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. సుమారు 65 బిలియన్ల బ్యారెళ్ల ఇంధనం వెలికితీసే అవకాశాలు ఉన్నాయి. వెనిజువెలా ఆయిల్ ఇండస్ట్రీలోకి సుమారు వంద బిలియన్ల డాలర్ల పెట్టుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఒప్పందం వల్ల పన్నుల రూపంలో సుమారు 209 బిలియన్ల డాలర్లు వసూల్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు వెనిజువెలా సర్కారు తెలిపింది.

# హెచ్-1బీ వీసాదారులపై మరో పిడుగు..

-60 రోజుల గడువును తొలగించేందుకు యూఎస్ మరో అడుగు





**వాషింగ్టన్, -29ఆగస్ట్ (మహాప్రభ ).**
హెచ్-1బీ కార్మికులపై ట్రంప్ ప్రభుత్వం మరో పిడుగు వేసింది. ఉద్యోగాలు కోల్పోయిన తర్వాత హెచ్-1బీ కార్మికులకు లభించే 60 రోజుల గడువును తొలగించేందుకు ట్రంప్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కీలక నియంత్రణ సమీక్షలో వైట్‌హౌస్ ఆమోదించింది. దీంతో ఈ విధానం అమలుకు మరింత చేరువైంది. బ్లూమ్‌బర్గ్ లా ప్రకారం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రతిపాదనకు ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ (ఓఐఆర్ఏ) గురువారం ఆమోదం తెలిపింది. దీనిని అమలు చేసేందుకు త్వరలోనే బహిరంగంగా ప్రకటన విడుదల కావచ్చునని తెలిపింది. 2017లో ప్రవేశపెట్టిన నిబంధనల ప్రకారం హెచ్-1బీ ప్రత్యేక వృత్తి కార్మికులు ఒకవేళ ఉద్యోగం కోల్పోతే వారు 60 రోజులపాటు లేదా అధికారిక చెల్లుబాటు కాలంవరకు అమెరికాలో ఉండవచ్చు. ఆ వ్యవధిలో వారు కొత్త ఉద్యోగాన్ని వెతుక్కోవడమో లేదా అధికారికంగా దేశంలో కొనసాగడానికి ఉన్న ఇతర అవకాశాలను వెతుక్కోవడమో చేసేవారు. అయితే ఈ ప్రతిపాదిత కొత్త నిబంధన ఇప్పుడా 60 రోజుల వెసులుబాటును తొలగిస్తుంది.

# నా ప్రతిష్ఠను దిగజారిస్తే చేతులు నరికేస్తా!

నన్ను మంత్రి వర్గం నుంచి తొలగించడానికి కుట్ర

కేంద్ర గిరిజన మంత్రి జువల్ ఓరమ్



**న్యూఢిల్లీ -29ఆగస్ట్ (మహాప్రభ ).**
తనను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించడానికి కుట్ర జరుగుతున్నదని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరమ్ ఆరోపించారు. తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నించేవారి చేతులు నరికేస్తానని బెదిరించారు. బీజేపీ జనరల్ సెక్రటరీ మానస్ మొహంతీతో భేటీ అనంతరం ఓరమ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన కొందరు నేతలు తనను బద్నాం చేసేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నవారు తనను రాజకీయంగా ఎదుర్కొనేందుకు సవాల్ విసురుతున్నారన్నారు.


# ఫుడ్ ప్యాకెట్లపై వార్నింగ్ లేబుల్స్..

-ఎంత అనారోగ్యకరమో తెలిపే సూచనలు..
త్వరలోనే అమలు



**న్యూఢిల్లీ -29ఆగస్ట్ (మహాప్రభ ).**
ప్యాకేజీ ఫుడ్ విషయంలో కొందరు చాలా అప్రమత్తంగా ఉంటారు. తమ పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్ ఇవ్వడానికి ఇష్టపడరు. ఎందుకంటే అవి అనారోగ్యకరం అని భావిస్తారు. అయితే, కొందరికి వాటిపై అవగాహన ఉండదు. ఆరోగ్యానికి అవి ఎలాంటి హాని చేస్తాయి అనే విషయం గురించి తెలియదు. అందుకే, ఇకపై ప్యాకేజ్డ్ ఫుడ్‌పై ప్రత్యేక లేబుల్స్ అందుబాటులోకి రానున్నాయి. ఆ ఫుడ్‌లోని పదార్థాలు, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను సూచించే లేబుళ్లు ఆ ప్యాకెట్లపై ముంద్రించాల్సి ఉంటుంది.దీనికి సంబంధించిన ప్రతిపాదనల్ని 'ద ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)' సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఎఫ్ఓపీఎల్ (ఫ్రంట్ ఆఫ్ ప్యాకెట్ వార్నింగ్ లేబుల్స్)కు సంబంధించి దాఖలైన కేసులో సుప్రీంకోర్టు గతంలో ఎఫ్ఎస్ఎస్ఏఐకి కీలక సూచనలు చేసింది. ప్యాకేజ్డ్ ఫుడ్‌పై ఆ ఆహారానికి సంబంధించిన ప్రభావాల్ని చూపించే లేబుల్స్ ఉండేలా చూడాలని కోర్టు ఆదేశించింది. దీనివల్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇస్తున్న ఫుడ్ ఎలాంటిదో ఒక అంచనాకు రాగలుగుతారు అని కోర్టు అభిప్రాయపడింది. ఈ వార్నింగ్ లేబుల్స్‌ను అమలు చేయడంలో ఎఫ్ఎస్-ఎస్ఏఐ ఆలస్యం చేసింది. దీనిపై స్పందించిన కోర్టు.. ఆహార తయారీ సంస్థలు, కార్పొరేట్ సంస్థల నుంచి ఎఫ్ఎస్ఎస్ఏఐపై ఒత్తిడి ఉన్నట్లు గుర్తించింది. దీనివల్ల ప్రజల ఆరోగ్యం విషయంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టమవుతోందని సుప్రీంకోర్టు ఇటీవల వ్యాఖ్యానించింది. దీనిపై స్పందించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజాగా కోర్టుకు ఆరు పేజీల అఫిడవిట్ సమర్పించింది. ఎక్కువ ఉప్పు, ఎక్కువ కొవ్వు, ఎక్కువ చక్కెర ఉండే పదార్థాలున్న ఫుడ్ ప్యాకేజ్‌పై రెడ్ లేబుల్ ఉండేలా చూస్తామని కోర్టుకు తెలిపింది. కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోని కీలక అంశాలివి. ప్యాకెట్ల ముందు భాగంలో ఆరు కోణాలుండే ఎరుపు రంగు మార్క్ ఉంటుంది. దీనర్థం ఆ ప్రొడక్ట్‌లో అధిక చక్కెర, అధిక ఉప్పు, అధిక కొవ్వు ఉన్నాయని. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఆఫ్ ద ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ 2024లో సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా ఒక ఉత్పత్తిలోని పోషక విలువల్ని గుర్తిస్తారు. ఈ ప్రమాణాల ప్రకారం అధిక స్థాయిలో హానికర పదార్థాలుంటే రెడ్ లేబుల్ వేస్తారు. ముందు వైపు పెద్ద సైజులో రెడ్ లేబుల్ వేయడం వల్ల అది చాలా హానికరం అని పిల్లలు, తల్లిదండ్రులు గుర్తించే వీలుంది. అయితే, సహజసిద్ధమైన ఉత్పత్తులకు ఈ రూల్ వర్తించదు. అంటే తేనె, నెయ్యి, ఉప్పు, చక్కెర, నూనె వంటి వాటికి మినహాయింపు ఉంటుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ తన అఫిడవిట్ సమర్పించింది. దీనిపై మరో 10 రోజుల తర్వాత విచారణ జరగనుంది. ఆ తర్వాత ఈ నిబంధన అమలుపై కోర్టు నిర్ణయం తీసుకుంటుంది.

# ఆ షాకింగ్ వీడియో చైనాలో నిషేధం..




**కాట్మాండు -29ఆగస్ట్ (మహాప్రభ ).**
ప్రకృతి విరుచుకుపడితే ఎలా ఉంటుందో నేపాల్ వరదలు చాటిచెప్పాయి. ఆ మహావిలయం సంభవించినప్పుడు నేపాల్, టిబెట్ బోర్డర్‌లో ఉన్న గిరాంగ్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ సెంటర్ ఆ శక్తివంతమైన వరదలకు సాక్ష్యంగా నిలిచింది. అత్యంత బలమైన బండరాళ్లు, బురద, నీరు ఆ సెంటర్‌పై విరుచుకుపడింది. ఆ వరద ధాటికి అక్కడ ఉన్న వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీసిన జనం ఆ ప్రవాహంలో కన్నుమూశారు. కొండల మధ్య మహోగ్రంగా బురద నీరు మహా ప్రళయం సృష్టించింది. అయితే గిరాంగ్ పోర్ట్ వద్ద ఉన్న సీసీటీవీ కెమెరాలకు ఆ ప్రకృతి పంజా చిక్కిన విషయం తెలిసిందే.ప్రపపంచ దేశాలన్నీ ఆ వీడియోను వీక్షించాయి. కానీ డ్రాగన్ దేశం చైనాలో మాత్రం ఆ వీడియోపై నిషేధం ఉన్నది. ఇప్పటికే వరకు ఆ దేశంలో ఈ వీడియోను పబ్లిక్‌గా ప్రదర్శించలేదు. కేవలం ఒకే ఒక్క స్టిల్ ఫ్రేమ్ షాట్ మాత్రమే చైనా మీడియాలో ప్లే చేస్తున్నారు. అక్కడి న్యూస్ బులిటెన్‌లో కూడా ఈ ఫ్రేమ్‌నే రిపీట్ చేస్తున్నారు. కఠినమైన సెన్సార్‌షిప్ ఉన్న చైనా ఇంటర్నెట్‌లో అసలు ఆ వీడియో ఆచూకీ లేదు. ఆకస్మిక వరదలకు చెందిన పోస్టులను అక్కడ సోషల్ మీడియాలో నిషేధించారు. వాస్తవానికి వరదలు వచ్చిన కొన్ని గంటల్లో చైనా సర్కారు భారీ రెస్క్యూ ఆపరేషన్‌కు ఆదేశాలు ఇచ్చింది. వరద విలయం చోటుచేసుకున్న తర్వాత అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. చైనా వైపు కూడా భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తున్నా.. అక్కడ నుంచి మాత్రం ఎటువంటి ఆనవాళ్లు కనిపించడం లేదు. గత నాలుగు రోజుల నుంచి ప్రపంచం మొత్తం నేపాల్ వరదలను వీక్షిస్తున్నది, కానీ చైనా ఫైర్‌వాల్ మాత్రం ఆ వీడియోలకు చెక్ పెడుతున్నట్లు తెలుస్తోంది. నేపాల్ విలయం పట్ల చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ స్పందించారు. నేపాల్ అధ్యక్షుడు రాంచంద్ర పౌడల్‌తో మాట్లాడారు. వరద బాధిత కుటుంబాలకు చైనా అధ్యక్షుడు సంతాపం తెలిపారు. రెండు దేశాల ప్రజలు చేతులు కలిపి ఈ విపత్తును అధిగమిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా తమ ఇండ్లను పునర్ నిర్మిస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఢిల్లీలో పెరిగిన సీఎన్‌జీ ధరలు.




**న్యూఢిల్లీ -29ఆగస్ట్ (మహాప్రభ ).**
దేశ రాజధాని ఢిల్లీ తోపాటు దాని పరిసర ప్రాంతాలైన నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలో కంప్రెస్డ్ నాచరల్ గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ వాహనదారులపై అదనపు భారం మోపింది. సీఎన్‌జీ ధరను కిలోకు రూ.3.89 మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన ధరలు ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి.తాజా ధరల పెరుగుదలతో ఢిల్లీలో కిలో సీఎన్జీ ధర రూ.86.98 కి చేరింది. అదేవిధంగా నోయిడా, ఘజియాబాద్‌లలో రూ.95.59 గా, గురుగ్రామ్‌లో రూ.92.01 గా కొత్త ధరలు ఖరారయ్యాయి. మీరట్, ముజఫర్‌నగర్, షామ్లీ వంటి ప్రాంతాల్లోనూ పెరిగిన ధరలు అమలవుతున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్జీ) ధరలు గణనీయంగా పెరగడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సీఎన్జీ ఉత్పత్తి కోసం అవసరమైన సహజ వాయువును ప్రధానంగా ఎల్ఎన్‌జీ రూపంలోనే దిగుమతి చేసుకుంటున్నారు. హార్ముజ్ జలసంధి గుండా సాగే ఇంధన రవాణాలో ఆటంకాలు ఏర్పడటం, శీతాకాలం దృష్ట్యా ఐరోపా దేశాలు తమ నిల్వలను పెంచుకోవడం వంటి పరిణామాల వల్ల సరఫరా వ్యయం పెరిగింది. పశ్చిమాసియా సంక్షోభం తలెత్తిన తర్వాత, మే 15 నుంచి ఇప్పటివరకు సీఎన్జీ ధరలు పెరగడం ఇది ఐదోసారి. ఈ ధరల పెంపు ప్రభావం ప్రైవేట్ కార్లు, ట్యాక్సీలు, ఆటోరిక్షాలు సహా వాణిజ్య వాహనాల నిర్వహణ వ్యయంపై పడనుంది. పెరిగిన ఇంధన ఖర్చుల భారాన్ని వాహనదారులు ప్రయాణికులపై మోపే అవకాశం ఉంది. రవాణా ఛార్జీలు కూడా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# వెనక్కు తగ్గిన నేపాల్..

సహాయక చర్యల్లో పాల్గొనేందుకు
విదేశాలకు అనుమతి



**న్యూఢిల్లీ -29ఆగస్ట్ (మహాప్రభ ).**
విదేశీ రెస్క్యూ బృందాలు తమ దేశం వచ్చి సహాయం చేయడానికి నేపాల్ అంగీకరించని సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఈ విషయంతో నేపాల్ తన నిర్ణయం మార్చుకుంది. విదేశీ సహాయక బృందాలను అంగీకరించాలని నిర్ణయించింది. అయితే, పరిమితంగా మాత్రమే విదేశీయుల్ని అనుమతిస్తామని నేపాల్ పేర్కొంది. బుధవారం నేపాల్‌లో భారీ వరద సంభవించడంతో 600 మంది వరకు మరణించగా, మరో 1,500 మంది వరకు గల్లంతయ్యారు.వారిని గుర్తించేందుకు నేపాల్ రెస్క్యూ బృందాలు ప్రయత్నిస్తున్నాయి. అయినప్పటికీ, ఇంకా చాలా మంది ఆచూకీ దొరకలేదు. ఇదే సమయంలో తమ బృందాల్ని సహాయక చర్యల కోసం పంపిస్తామని ఇండియాతోపాటు అమెరికా వంటి దేశాలు చెప్పాయి. అయితే, తమకు ఏ దేశ సహాయం అవసరం లేదని, తమ దేశంలోని రెస్క్యూ బృందాలే ఈ చర్యలు చేపట్టగలవని నేపాల్ తెలిపింది. గాలింపు, సహాయక చర్యల కోసం విదేశాల సాయాన్ని తిరస్కరించింది. అయితే, తమ దేశానికి ఆర్థిక సాయం అందించవచ్చని మాత్రం కోరింది. అది కూడా దేశంలోని సహాయనిధికి అందించాలని సూచించింది. కానీ, నేపాల్ తమ సాయాన్ని తిరస్కరించడంపై విదేశాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఇదే సమయంలో అక్కడ సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. అనుకున్నట్లుగా సహాయక చర్యలు కొనసాగడం లేదు. అక్కడి సిబ్బంది శక్తికి మించిన భారంగా మారింది. పరిస్థితి ఊహించినదానికంటే భిన్నంగా ఉంది. ఘటన జరిగి మూడు రోజులవుతున్నా గల్లంతైన వారిని గుర్తించడంలో నేపాల్ విఫలమైంది. అటు విదేశాల నుంచి సాయం కోసం ఒత్తిళ్లు.. ఇటు సహాయక చర్యలు సరిగ్గా కొనసాగకపోవడంతో నేపాల్ కాస్త వెనక్కు తగ్గింది. రెస్క్యూ చర్యల కోసం విదేశాలకు అనుమతించింది. "గాలింపు, సహాయక చర్యల కోసం తమ బృందాలను పంపించేందుకు విదేశాల నుంచి భారీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయి. ఇదే సమయంలో కొన్ని దేశాలకు చెందిన పౌరులు కూడా గల్లంతయ్యారు. తమ వారిని గాలించేందుకు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. అందువల్ల కొన్ని ప్రాంతాల్లో అర్హులైన కొందరు నిపుణుల్ని అనుమతిస్తున్నాం" అని నేపాల్ ప్రకటించింది. నేపాల్ ఈ నిర్ణయం తీసుకోవడానికి ఇంకో కారణం ఉంది. నేపాల్ వరదల్లో గల్లంతైన వారిలో ఇండియాతోపాటు పలువురు చైనా, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా వంటి దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. వారిని రక్షించడంలో నేపాల్ ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించడం లేదు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలు నేపాల్‌పై ఒత్తిడి తేవడంతో, నేపాల్ విదేశీ సహాయక బృందాలకు అనుమతించింది.

# ఉక్రెయిన్‌పై రష్యా దాడి


**-డ్రోన్ దాడితో భారీ విధ్వంసం**
**-కీవ్ ప్రాంతంలో 37 మంది మృతి, 42 మందికి గాయాలు**
**-పిల్లలు సహా వందల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు**
**-నివాస భవనాలు, దుకాణాలు, వాహనాలకు తీవ్ర నష్టం**
**-రష్యాకు శిక్ష తప్పదని జెలెన్‌స్కీ హెచ్చరిక**
**-అత్యవసర సహాయక చర్యలు ముమ్మరం చేసిన ఉక్రెయిన్ ప్రభుత్వం**



కీవ్: ఉక్రెయిన్‌లోని కీవ్ ప్రాంతంపై రష్యా జరిపిన దాడిలో మృతుల సంఖ్య 37కు పెరిగిందని అధికారులు శనివారం తెలిపారు. ఖార్కీవ్ జిల్లాలోని హెచ్ఆర్ గ్రామంలో రింగ్‌రోడ్డుపై శుక్రవారం సాయంత్రం సుమారు ఎనిమిది గంటలకు రష్యా డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడి కారణంగా భారీ అగ్ని ప్రమాదం జరిగి అత్యవసర సేవల సిబ్బంది తక్షణమే మంటలను అదుపు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. రింగ్‌రోడ్‌లో పలు వాహనాలు దెబ్బతినడం, షాప్‌లు దెబ్బతిన్నాయని అధికారులు పేర్కొన్నారు. కీవ్ ప్రాంతానికి చెందిన పరిపాలన అధిపతి కైరిలో తిమోషెంకో వివరాలను వెల్లడించారు. రింగ్‌రోడ్డుపై దాడి జరిగి పలువురు గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యాకు తగిన శిక్ష తప్పదని ప్రతీకార హెచ్చరిక చేశారు. కీవ్‌లోని నివాస భవనాలు, మౌలిక సదుపాయాల కేంద్రం తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇళ్లు, నివాస ప్రాంతాలు దగ్ధం కాకుండా సామగ్రి దెబ్బతినకుండా నిరోధక నిబంధనలు ఉన్నాయని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికార యంత్రాంగం అత్యవసర ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. మృతుల సంఖ్య 20కి పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరో 42 మంది వివిధ ప్రాంతాల్లో గాయపడ్డారు. వీరిలో పలువురు పిల్లలు ఉన్నారు. గాయపడిన వారందరికీ వైద్య సాయం అందించారు. ఏడుగురిని ఆస్పత్రిలో చేర్పించారు. ప్రమాద ప్రాంతం నుండి 381 మందిని తరలించారు. వీరిలో 59 మంది పిల్లలు ఉన్నారు. దాదాపు 50 నివాస భవనాలు దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయి. కమ్యూనిటీ సమాజ అధిపతి తారస్ విటోవ్ మృతుల్లో ఉన్నారు. ఆయన సాయం అందించేందుకు ముందుగా స్థలానికి చేరుకున్న వేళ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. కమ్యూనిటీలో కార్యాలయం కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రాథమిక వైద్య సహాయం, ఆహారం, మానసిక సేవలు పొందవచ్చు. వైద్యుల రక్షణ, అత్యవసర, శోధన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. స్థానిక పోలీసులు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలిస్తున్నారు.

# సినీ కార్మికులకు ఏఐ దెబ్బ

**-జూనియర్ ఆర్టిస్టుల అవకాశాలను మింగేస్తున్న ఏఐ**
**-300 మంది అవసరమైన సీన్‌కు 60 మందితోనే షూటింగ్**
**-డిజిటల్ జనసమూహాలతో పెరుగుతున్న వీఎఫ్ఎక్స్ వినియోగం**
**-రోజువారీ కూలీపై ఆధారపడే సినీ కార్మికులకు కొత్త కష్టం**
**-చిన్న పాత్రలే పెద్ద నటులుగా ఎదిగే మార్గానికి ముప్పు**
**-'రామాయణ' ట్రైలర్‌తో వెలుగులోకి వచ్చిన డిజిటల్ క్రౌడ్**
**-తెరపై జనసందోహం.. సెట్లో మాత్రం కొద్దిమందే**
**-టెక్నాలజీ మార్పులతో ఉపాధి కోల్పోయే భయం**



న్యూఢిల్లీ : వాస్తవానికి ప్రతి నటుడికీ ఓ కథ ఉంటుంది. మిథున్ చక్రవర్తి 1970వ దశకం మధ్యలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేసిన వారే. నవాజుద్దీన్ సిద్ధికీ 'స్కూల్' అనే చిత్రంలో వెయిటర్‌గా ఓ చిన్న పాత్ర వేశారు. ఆ తర్వాత అనేక ఏండ్ల పాటు చిన్న చిన్న వేషాలు, గుర్తింపు లేని పాత్రలు ధరించారు. పంకజ్ త్రిపాఠీ కూడా చిన్న పాత్రలతో సినీ కెరీర్‌ను ప్రారంభించి హిందీ సినిమాకు అత్యంత గుర్తింపు తెచ్చిన నటుల్లో ఒకరయ్యారు. ఇక ఇటీవలి కాలంలో మిహిర్ అహుజాదీ అదే దారి. హృతిక్ రోషన్ నటించిన 'సూపర్ 30'లో ఆయన ఓ చిన్న వేషం వేశారు. ఇప్పుడాయన ప్రేక్షకులకు బాగా సుపరిచితుడైన నటుడు. కల్పలత గుర్తున్నారా ? రాజమౌళి 'బాహుబలి'లో ఎక్స్‌ట్రాగా చేశారు. మాహిష్మతి నివాసితుల్లో ఆమె ఒకరు... అంతే. సినిమాలో ప్రధాన పాత్ర పోషించకపోయినప్పటికీ మంచి గుర్తింపు పొందారు. ప్రేక్షకులతో పాటు నిర్మాతల దృష్టిలో పడిన కల్పలత సాలార్, పుష్ప వంటి చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించారు.

**రోజు గడిస్తే చాలు**

పెద్ద స్టార్‌గా వెలుగొందాలని ముంబయి చిత్రసీమలోని వేలాది మంది వర్ధమాన నటులు, జూనియర్ ఆర్టిస్టులు, ఎక్స్‌ట్రాలకు ఆశలేమీ లేవు. ఎలాగైనా సినీరంగంలోకి ప్రవేశిస్తే చాలు అని వారు అనుకుంటారు. అయితే చాలామందికి ఏండ్లు గడిచినా ఆ కల నెరవేరదు. దీనికి కారణం ఏఐ అంటే ఆశ్చర్యం కలుగుతుంది కదూ. 300 మంది అవసరమయ్యే సన్నివేశాన్ని కేవలం 60 మందితో తీసేయవచ్చు. మిగిలిన పని అంతా డిజిటల్‌గా పూర్తవుతుంది. అప్పుడు మిగిలిన 240 మంది పరిస్థితి ఏమిటి? గుంపులో గోవింద మాదిరిగా సినిమాలో ఒక్క మాట కూడా మాట్లాడే అవకాశం రాని వారు ఎందరో ఉంటారు. అయినా వారు ఇప్పటికీ ముంబయి మహా నగరంలో జీవనాన్ని నెట్టుకొచ్చేందుకు ఈ రోజు గడిస్తే చాలునన్న ఆశతో రోజువారీ వేతనాలపై ఆధారపడుతున్నారు.

# ప్రాణహితకు పునరుజ్జీవం

మొదటి తరువాయి

టీఎంసీల ప్రాణహిత జలాలను భారీ ఎత్తిపోతల అవసరం లేకుండా సహజ గురుత్వాకర్షణ ద్వారా సుందిళ్ల బ్యారేజీ వరకు తరలించే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ--మహారాష్ట్ర మధ్య జరగనున్న కీలక అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం సాయంత్రం ఉన్నతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్‌బాబుతో పాటు నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఢిల్లీ సమావేశంలో తెలంగాణ తరపున వినిపించాల్సిన సాంకేతిక, న్యాయపరమైన వాదనలు, 152 మీటర్ల బ్యారేజీ వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గురుత్వాకర్షణ ద్వారా నీటి తరలింపు సాధ్యాసాధ్యాలను కూలంకషంగా సమీక్షించారు. రెండు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలకు కేంద్రం వేదిక కల్పించిన నేపథ్యంలో తెలంగాణ జల ప్రయోజనాలను బలమైన సాంకేతిక ఆధారాలతో ప్రతిపాదించేందుకు ఈ సన్నాహక సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. సెప్టెంబర్ 1న జరిగే అంతర్రాష్ట్ర సమావేశానికి కేంద్ర జల సంఘం చైర్మెన్ అధ్యక్షత వహిస్తారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో పాటు సీడబ్ల్యూసీలోని కీలక డైరెక్టరేట్ల అధిపతులు ఇందులో పాల్గొంటారని చెప్పారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, అంతర్రాష్ట్ర అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయని వెల్లడించారు. తెలంగాణ--మహారాష్ట్ర మధ్య అధికారిక చర్చల ప్రక్రియ ప్రారంభం కావడమే ప్రాణహిత పునరుజ్జీవంలో ఒక కీలక ముందడుగని మంత్రి అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ కేంద్రంతో నిరంతరం జరిపిన సంప్రదింపులు, ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగానే ఈ చర్చలకు మార్గం సుగుమమైందన్నారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రైతాంగానికి మొదట ఉద్దేశించిన సాగునీటి ప్రయోజనాలను తిరిగి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ం


# 7 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు

మొదటి తరువాయి

కనీసం వారం రోజులపాటు నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. జెన్ జీలను అసెంబ్లీ, పార్లమెంటుకు పోటీచేసేలా అర్హతలను సవరించే బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపాదించే అవకాశాలు లేకపోలేదని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. అసెంబ్లీ సమావేశాల కంటే ముందు మరోసారి మంత్రివర్గ సమావేశం జరగనుంది. సర్కారుపై ప్రతిపక్షాలు విరివిగా విమర్శలకు దిగుతున్న నేపథ్యంలో సమావేశాల ద్వారా గుణపాఠం చెప్పేందుకు అధికారపక్షం ఈ సమావేశాలను ఉపయోగించుకునే అవకాశం కనిపిస్తున్నది. ఇదిలావుండగా బీఆర్ఎస్ సైతం ఈ సమావేశాల్లో సర్కారును ఇరుకున పెట్టాలని భావిస్తున్నది. సమావేశాలు ప్రారంభం రోజున జరిగే బీఏసీలో ఎన్ని రోజులు అసెంబ్లీ, మండలి జరగనున్నాయనే విషయమై స్పష్టత రానుంది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతి, మండలి కార్యదర్శి డాక్టర్ నరసంహచారి సన్నాహాలు ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా అసెంబ్లీ భవనానికి మరమ్మతులు జరుగుతున్న సంగతి తెలిసిందే. తొలిసారిగా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో తరహాల అసెంబ్లీలో కూడా ఏర్పాట్లు జరుగుతున్నది. మరమ్మతులు వేగంగా పూర్తిచేసే పనిలో అధికారయంత్రాంగం ఉంది.

# సీఎంలు బంగారం... ఎమ్మెల్యేలు బ్యాడ్..!

**- యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో సర్వేలు వెల్లడి**
**-యోగి సర్కారుపై 41.8 శాతం ఓటర్లు సంతృప్తి**
**--యూపీ ఎమ్మెల్యేలపై 49 శాతం అసంతృప్తి**
**-- మళ్లీ సీఎంగా యోగికి 43 శాతం మద్దతు**
**-- పంజాబ్‌లో మాన్ సర్కారుపై 40 శాతం సంతృప్తి**
**-- ఎమ్మెల్యేలపై 45.3 శాతం అసంతృప్తి**
**--మళ్లీ సీఎంగా మాన్ వైపు పంజాబ్ ఓటర్లు మొగ్గు**
**-- ఉత్తరాఖండ్‌లో సగం మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి**
**-- వచ్చే ఏడాది మూడు రాష్ట్రాలకు ఎన్నికలు**



న్యూఢిల్లీ: 2027 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఓటర్లు ముఖ్యమంత్రుల కంటే తమ ప్రాంత ఎమ్మెల్యేలపై ఎక్కువ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సర్వేలు వెల్లడించాయి. వోట్ వైబ్ సర్వే ప్రకారం ఈ మూడు రాష్ట్రాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై అసంతృప్తి ప్రభుత్వాలపై కంటే ఎక్కువగా ఉంది. అయితే ఈ నియోజకవర్గ స్థాయి అసంతృప్తి పాలక పార్టీలకు ఒకరీతిగా నష్టం కలిగించలేదని ఇండియా టుడే సీవోటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే సూచిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో ఎమ్మెల్యేలపై అసంతృప్తి అత్యధికంగా నమోదైంది. సర్వేలో పాల్గొన్నవారిలో 49 శాతం మంది తమ ప్రస్తుత ఎమ్మెల్యే పనితీరుపై పూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం 27.9 శాతం మంది మాత్రమే సంతృప్తి చెందారు. యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై 41.8 శాతం సంతృప్తి, 38.4 శాతం అసంతృప్తి వ్యక్తమైంది. ముఖ్యమంత్రి ఎంపికలో యోగి ఆదిత్యనాథ్ 43 శాతం మద్దతుతో ముందున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ 35.5 శాతంతో రెండో స్థానంలో ఉన్నారు. పంజాబ్‌లో కూడా ఎమ్మెల్యేలపై కోపం ప్రభుత్వంపై కంటే ఎక్కువగా ఉంది. భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై 40 శాతం సంతృప్తి, 35.4 శాతం అసంతృప్తి ఉంది. ఎమ్మెల్యేలపై అసంతృప్తి 45.3 శాతం, సంతృప్తి 32.2 శాతం మాత్రమే ఉంది. మాదకద్రవ్యాలు, నిరుద్యోగం, వలసలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. భగవంత్ మాన్ ముఖ్యమంత్రి ఎంపికలో బలమైన మద్దతు కలిగి ఉన్నారు. ఆయన పార్టీ ఓటు బ్యాంక్ కంటే వ్యక్తిగతంగా ముందున్నారు. ఉత్తరాఖండ్‌లో కూడా దాదాపు సగం మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై అసంతృప్తి తక్కువగా ఉంది. రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్యేలపై ఈ అసంతృప్తి 2027 ఎన్నికల్లో టికెట్ పంపిణీ, అభ్యర్థుల ఎంపికను ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. ప్రజాదరణ లేని అభ్యర్థులను మార్చడం, తిరుగుబాటు అభ్యర్థుల ప్రమాదం పార్టీలకు సవాలుగా మారవచ్చు.

# నేపాల్‌లో హృదయ విదారకం

**-బురద మేటలు.. ఆరని కన్నీళ్లు!**
**- ఒక్కొక్కరిది ఒక్కోవిషాద గాథ**
**- వరద మృతులు 682**
**- 2,426 మంది గల్లంతు**
**- పునర్ నిర్మాణానికి 5 బిలియన్ డాలర్లు**
**- భారత్, చైనాలు సాయం చేయాలి**
**- నేపాల్ ఆర్థిక మంత్రి అభ్యర్థన**



ఖాట్మండ్/న్యూఢిల్లీ: నేపాల్‌లో బుధవారం హిమాలయాల్లో హిమానీనదం కూలిపోవడంతో, సునామీలా నీరు, బురద, శిథిలాలు భోటెకోశి, త్రిశూలి నదుల వెంటబడి ప్రవహించి గ్రామాలను ముంచెత్తాయి. ఆగస్టు 29 సాయంత్రం వరకు నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ నవీకరణ ప్రకారం మొత్తం మృతుల సంఖ్య 682కి చేరింది. 2,426 మంది గల్లంతయ్యారు. వీరిలో 517 మంది విదేశీయులు, 933 మంది జలవిద్యుత్ ప్రాజెక్టు కార్మికులు ఉన్నారు. నేపాల్ సైన్యం, పోలీసు సిబ్బంది, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ సిబ్బంది కూడా గల్లంతయ్యారు. చిత్వాన్‌లో 233, రసువాలో 562, నువాకోట్‌లో 115 మంది గల్లంతయ్యారు. 101 మంది గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు 4,451 మందిని రక్షించారు. వారిలో 114 మంది భారతీయులు ఉన్నారు. ఇప్పటికీ కాంటాక్ట్‌లో లేని భారతీయులు 320 మంది ఉన్నారని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 11 మందితో సహాయక బృందాన్ని పంపించినట్లు వెల్లడించింది. జలవిద్యుత్ సొరంగం నుంచి 191 మందిని, ఎయిర్‌లిఫ్ట్ ద్వారా 517 మందిని తరలించారు. అప్పర్ త్రిశూలి జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో 100 మందికి పైగా ఇంకా చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. 350 మందిని అక్కడి నుంచి బయటకు తీశారు. చిత్వాన్, నవల్పరాసి తూర్పు, గోర్ఖా, ధాడింగ్, నువాకోట్, తనహు, రసువా జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, వాహనాలు, రోడ్లు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. భారత్‌లోని నదుల్లో నేపాల్ నుంచి కొట్టుకొచ్చిన ఏడు మృతదేహాలు దొరికాయి. 11 వేలకు పైగా సైనిక, పోలీసు సిబ్బంది రక్షణ పనుల్లో ఉన్నారు. భారత్ వైద్య, సొరంగ రక్షణ నిపుణుల బృందం సాయం అందిస్తోంది. మూడు సాయం విమానాలు ఖాట్మండు చేరుకున్నాయి. వర్షం హెలికాప్టర్ ఆపరేషన్లను ఆటంకపరుస్తోంది. కొత్త సరస్సు ఏర్పడి మళ్లీ వరద ముప్పు ఉందని హెచ్చరికలు ఉన్నాయి. రెడ్‌క్రాస్ అంచనా ప్రకారం 93 వేల మంది ప్రభావితమయ్యారు. ఆసుపత్రుల్లో బంధువులు గల్లంతైన వారి జాబితాలు చూస్తున్నారు. రక్షణ, శోధన పనులు నాలుగో రోజు కొనసాగుతున్నాయి.

**సాంకేతిక సాయం కావాలి: నేపాల్ మంత్రి**

ఇటీవలి వరదల వల్ల పునర్నిర్మాణానికి 4 బిలియన్ డాలర్ల నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు అవసరమవుతాయని నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే పేర్కొన్నారు. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, నష్టం, నష్టపరిమాణం అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ మొత్తం నేపాల్ ఆర్థిక వ్యవస్థలో దాదాపు పదో వంతుకు సమానం. 2015 భూకంపం తర్వాత అవసరమైన 9 బిలియన్ డాలర్ల కంటే తక్కువే అవసరమవుతుందని వాగ్లే అన్నారు. సాధారణ రక్షణ పనులకు సాయం అవసరం లేదని, సొరంగ రక్షణ, రవాణా, కమ్యూనికేషన్ పునరుద్ధరణ, మృతదేహాల గుర్తింపు, డిఎన్ఎ పరీక్షలు, శవాల నిల్వకు ప్రత్యేక సాంకేతిక సాయం కావాలని విదేశీ మంత్రి శిరూర్ ఖనాల్ చెప్పారు. భారత్, చైనా తాత్కాలిక వంతెనలు అందించాలని కోరారు.

# సర్ గడువుపెంచండి

మొదటి తరువాయి

రేవంత్‌రెడ్డి కోరారు. 2026 జూన్ 10 నాటికి రాష్ట్రంలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వారిలో 73.39 లక్షల మందిని (21.7 శాతం) గైర్హాజరైన, నివాసం మారినా, మృతిచెందినా, ఒకటికి మించి నమోదైన ఓటర్లుగా గుర్తించినట్లు ముఖ్యమంత్రి ఈసీ గణాంకాలను ఉటంకించారు. ఈ వర్గంలో దాదాపు 62 శాతం మంది అంటే 45.19 లక్షల మందిని శాశ్వతంగా నివాసం మారిన వారిగా గుర్తించడం ఆందోళనకరమని సిఎం పేర్కొన్నారు.

**పేర్లను తొలగించే ముందు అధికారిక నోటీసు ప్రక్రియను పాటించడం లేదు**

మరొకవైపు డిజిటలైజ్ చేసిన 2.65 కోట్ల గణన పత్రాల్లో 60.50 లక్షల పత్రాల్లో లోపాలు ఉండగా, 32.36 లక్షల పత్రాలకు గత ఓటర్ల జాబితాతో అనుసంధానం చేయబడలేదని సిఎం ఈ లేఖలో తెలిపారు. దీంతో సుమారు 92.86 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది రాష్ట్రంలోని దాదాపు మూడో వంతు ఓటర్లను ప్రభావితం చేసే అంశమని ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రస్తుత సవరణ విధానంలో కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఈ లేఖలో తెలిపారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమీప భవిష్యత్‌లో తెలంగాణలో ఎలాంటి ఎన్నికలు లేవని, అందువల్ల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఆగస్టు 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించి, నిర్ణయించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 19 నుంచి సవరించాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించి, కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాను బహిరంగంగా చదివి వినిపించాలని సిఎం విజ్ఞప్తి చేశారు.

**రోజువారీ కూలీలు, వలస కార్మికులకు నాలుగు వారాల సమయం ఇవ్వాలి**


నోటీసులు అందుకున్న రోజువారీ కూలీలు, వలస కార్మికులు, వయోవృద్ధులు తమ పత్రాలను సమర్పించేందుకు వారం రోజుల సమయం సరిపోదని, కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఈ లేఖలో కోరారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గ, పోలింగ్ కేంద్ర స్థాయిలో యని ముఖ్యమంత్రి ఈ లేఖలో పేర్కొన్నారు. గణన సిబ్బంది పరిశీలనకు వచ్చిన సమయంలో తాత్కాలికంగా ఇళ్లలో లేని వారిని, శాశ్వతంగా నివాసం మారిన వారిని ఒకే విధంగా పరిగణిస్తున్నారని సిఎం పేర్కొన్నారు. నిజంగా నివాసం మారిన వారికి కొత్త ప్రాంతంలో ఓటుగా నమోదు చేసుకునేందుకు ఫారం6 ద్వారా ఎలాంటి సహాయం అందించకుండా దానే పాత నివాసంలోని ఓటు తొలగిస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఈ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా నివాసం మారిన వారి పేర్లను తొలగించే ముందు అధికారిక నోటీసు ప్రక్రియను పాటించడం లేదని సిఎం ఈ లేఖలో తెలిపారు. దీనివల్ల ఓటు రోజున పోలింగ్ రోజాన కేంద్రానికి వెళ్లే వరకు తమ ఓటు హక్కు తొలగిపోయిన విషయం తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సిఎం పేర్కొన్నారు.

**సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాలి**

హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లోనే రాష్ట్రంలోని మొత్తం గైర్హాజరు, నివాసం మారిన, మృతిచెందిన, ఒకటికి మించి నమోదైన ఓటర్లలో 58.6 శాతం, పరిశీలన నోటీసుల్లో 41.9 శాతం కేంద్రీకృతమై ఉన్నాయని ముఖ్యమంత్రి ఈ లేఖలో తెలిపారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమీప భవిష్యత్‌లో తెలంగాణలో ఎలాంటి ఎన్నికలు లేవని, అందువల్ల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఆగస్టు 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించి, నిర్ణయించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 19 నుంచి సవరించాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించి, కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాను బహిరంగంగా చదివి వినిపించాలని సిఎం విజ్ఞప్తి చేశారు.

# ఖర్గే ర్యాలీ చేసిన ప్రదేశంలో శుద్ధి

మొదటి తరువాయి




మల్లికార్జున ఖర్గే కొద్ది రోజుల క్రితం ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో ఒక ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒక వేదిక నుంచి ప్రసంగించారు.అయితే, మరుసటి రోజు కొందరు బీజేపీ అనుకూల నాయకులు ఖర్గే పాల్గొన్న ఆ వేదికను పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. శుద్ధీకరణ ప్రక్రియ చేపట్టారు. దీనిపై ఖర్గే మండిపడ్డారు. తాను పాల్గొన్న వేదికను పసుపు నీళ్లతో శుద్ధి చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో అక్కడి బీజేపీ ప్రభుత్వంపై కూడా మండిపడ్డారు. తాజాగా ఈ అంశంపై రాహుల్ గాంధీ మాట్లాడారు. ఖర్గే పాల్గొన్న వేదిక ఉన్న ప్రదేశాన్ని శుద్ధి చేయడం అంటరానితనానికి సూచనగా రాహుల్ అభివర్ణించారు. ఈ చర్య దళితులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల వైఖరికి నిదర్శనం అన్నారు. దళితుల విషయంలో ఆ పార్టీ నేతలు ఎలా వ్యవహరిస్తారో తెలుస్తోందన్నారు. ఈ చర్యకు పాల్పడిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ప్రధాని చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ విషయంలో ప్రధాని మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వంతోపాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఖర్గే అంశంలో న్యాయం చేయాలని సూచించారు. ఇప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే తాము మరింత తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు.


# సీఎంతో విభేదాల్లేవ్

మొదటి తరువాయి

మీనాక్షినటరాజన్ ద్వారా ఏఐసీసీకి నివేదిక సమర్పించిందని, అధిష్టానం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. శనివారం టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని అడగనని, మంత్రి పదవి కంటే పీసీసీ చీఫ్ పదవే పెద్దదని చెప్పారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించి ఆ పదవి తనకు కావాలని కోరుకునేంత హీనుడిని కాదని తేల్చి చెప్పారు. వాస్తవానికి బీసీలకు మంత్రివర్గంలో సరైన వాటా దక్కలేదన్నారు. సుస్మిత పటేల్‌కు పార్టీ సభ్యత్వం లేదని, తల్లిగా కుమార్తె విమర్శలను కొండా సురేఖ ఖండించాల్సి ఉందని అన్నారు. కొండా సురేఖకు సంబంధించి తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయాలను క్రమశిక్షణ కమిటీ తీసుకుందని, అన్ని కోణాల్లో ఆలోచించే క్రమశిక్షణ కమిటీ అధిష్టానానికి నివేదిక సమర్పించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని, స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పడం ఇక్కడ తప్ప మరేపార్టీలో సాధ్యం కాదన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను విమర్శించిన వారిని సైతం మంత్రి వర్గంలో లేదా పార్టీలో మంచి స్థాయిలో గుర్తింపు ఇచ్చినట్టు గుర్తుచేశారు. బీజేపీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షాలను విమర్శించి బట్టగట్టగలరా అని ఆయన ప్రశ్నించారు. పార్టీలో చేరే సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని పార్టీ హామీ ఇచ్చిందని, నిర్ణయం అధిష్టానానిదేనని అన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎన్నికలకు ముందు ప్రకటించిన గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేకపోతున్నామని, ఎన్నికల నాటివి అన్ని హామీలు పూర్తిచేస్తామని మహేష్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కొండా సురేఖ ఓఎస్‌డీగా పనిచేసిన సుమంత్‌ను ఆరేడు నెలల క్రితమే ఉద్యోగం నుంచి ప్రభుత్వం తొలగించిందని గుర్తుచేశారు.

## చేనేత కార్మికులకు షరతులు లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలి

**-రాపోలు వీరమోహన్ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడులు .**



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 29 (మహాప్రభ)**
నల్గొండ జిల్లా.నాంపల్లి మండల పరిధిలో రాష్ట్రం 50 . సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే చేయూత పెన్షన్లను ఎలాంటి కఠిన నిబంధనలు, షరతులు లేకుండా సరళతరం చేసి వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అర్హులైన నేతన్నలు పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు నిబంధనలను సులభతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవల వరుస సెలవులు రావడం వల్ల దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాబట్టి దరఖాస్తుల గడువును మరింత పొడిగించి అర్హులైన ప్రతి నేతన్నకు చేయూత పథకం ద్వారా న్యాయం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## పెద్దవంగరలో బీఆర్ఎస్ శ్రేణులకు ఎర్రబెల్లి దిశానిర్దేశం

**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసన కార్యక్రమాలపై కార్యాచరణకు రూపురేఖలు**




**పెద్దవంగర, ఆగస్టు 29: (మహాప్రభ)**
కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాల నేపథ్యంలో పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు రానున్న కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, యువజన విభాగం, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు.. తరతరాలకు వెలుగు

**-అడివి అజిలాపురంలో ఘనంగా తెలుగు జాతీయ మాతృభాష దినోత్సవం**





**దేవరకద్ర, ఆగస్టు 29 మహాప్రభ**
: దేవరకద్ర మండల పరిధిలోని అడివి అజిలాపురం గ్రామంలో శనివారం తెలుగు జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యత, మాతృభాష పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించేందుకు వక్తృత్వం, వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాతృభాష మన సంస్కృతికి మూలమని, తెలుగు భాషను పరిరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరి శంకర్, హరీష్ రెడ్డి, సత్యమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**అనుముల, ఆగస్టు 29 మహాప్రభ**
అనుముల మండలం బ్లాక్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ ఖాసీం గారి తండ్రి ఇటీవల మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ,11 వ రోజు దిన కర్మలకూ హాజరై చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు హాజరయ్యారు.

## గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా -29ఆగస్ట్ (మహాప్రభ ).**
మెదక్ జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్య నిల్వ సామర్థ్యం లక్ష్యం - పి ఎ సి యస్ లలో గోదాముల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (ఐజఐజ)(డి సి డి సి )సమావేశంను కన్వీనర్ / మెదక్ జిల్లా సహకార అధికారి. పద్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..సహకార శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్య నిల్వల పథకం ద్వారా కింద మన జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఎ సి యస్ )ల స్థాయిలో ధాన్య నిల్వ గోదాముల నిర్మాణం, భూ కేటాయింపు చేపట్టాలన్నారు.
మెదక్ జిల్లాకు నిర్దేశించిన 30,000 మెట్రిక్ టన్నుల ధాన్య నిల్వ సామర్థ్య లక్ష్యాన్ని సాధించే దిశగా జిల్లాలోని అనువైన పి ఎ సి యస్ లను గుర్తించి గోదాముల నిర్మాణం చేపట్టాలని సమావేశంలో చర్చించారు. ఈ పథకం కింద పి ఎ సి యస్ స్థాయిలో గోదాముల ఏర్పాటుతో రైతులకు స్థానికంగానే ధాన్యాన్ని నిల్వ చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, పంటను వెంటనే తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితిని తగ్గించడం, ధాన్య నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. సమావేశంలో యెల్దుర్తి పి ఎ సి యస్ రంగంపేట పి ఎ సి యస్ లలో గోదాముల నిర్మాణం చేపట్టే ప్రతిపాదనలను పరిశీలించారు.
అలాగే ఎఫ్ యస్ సి యస్ కోతపల్లి, పి వ సి యస్ కల్వకుంట , పి ఏ సి యస్ చీకోడు లకు గోదాముల నిర్మాణం కోసం భూ కేటాయింపు అంశంపై కూడా చర్చించారు. సంబంధిత శాఖల సమన్వయంతో భూమి కేటాయింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే అంశాన్ని పరిశీలించారు. ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి సంబంధించి ఎఫ్సీఐ తో పాటు సంబంధిత సంస్థల అవసరాలు, ధాన్య నిల్వకు ఉన్న డిమాండ్, నిల్వ సామర్థ్యం మరియు భౌగోళిక అనుకూలతలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు .ఎఫ్సీఐ అధికారుల పరిశీలన అనంతరం గుర్తించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని, జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో గోదాముల నిర్మాణాన్ని వేగవంతం చేయడం ద్వారా నిర్దేశిత నిల్వ సామర్థ్య లక్ష్యాన్ని సాధించాలని పేర్కొన్నారు ముఖ్యంగా జిల్లాలో పి ఎ సి యస్ లను బలోపేతం చేయడంతో పాటు, ధాన్య నిల్వ, సేకరణ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను పీఏసీఎస్ స్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అంబదాస్ రాజేశ్వర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ . అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి, సీఈఓ జెడ్పీ ఎల్లయ్య, , సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి.

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**




**మెదక్ జిల్లా -29ఆగస్ట్ (మహాప్రభ )**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుంచి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.
ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ వివరిస్తూ.. జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సీఈఓకు, కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ ఆర్డీవో రమదేవి, ఎలక్షన్ సూపరిండెంట్ గఫార్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి అభివృద్ధికి రూ.100 కోట్లు ఇవ్వాలని మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే విజ్ఞప్తి

**ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన మంత్రి**



**గాంధారి ఆగస్ట్ 29 (మహాప్రభ)**
ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి కోరారు.
అంగన్ వాడీ భవనాలు, రహదారులు, వంతెనలు, కల్వర్టు పనులు, క్రీడా మైదానం రహదారి, గోదాములకు అనుసంధాన రహదారులు, నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాల్లో నూతన మండల అభివృద్ధి అధికారి కార్యాలయ భవనాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
**ప్రధాన ప్రతిపాదనలు:**
- గాంధారి మండలం సంగెం రేవు వద్ద ఎత్తయిన వంతెన - రూ.4.90 కోట్లు.
- రామారెడ్డి మండలం గిద్ద రహదారిపై కల్వర్టు పని - రూ.1 కోటి.
- లింగంపేట మండలం కన్నాపూర్ రహదారిపై కల్వర్టు పని - రూ.1 కోటి.
- మోతే నుంచి రామలక్ష్మణపల్లి మీదుగా మోతే తండా వరకు తారు రోడ్డు - రూ.4 కోట్లు.
- గాంధారి-చద్మల్ రహదారి నుంచి గుజ్జులోంక తండా వరకు వంతెన - రూ.1.50 కోట్లు.
- పాలుగడ్డ తండా రహదారిపై ఎత్తయిన వంతెన - రూ.1.20 కోట్లు.
- జువ్వాడి రహదారి నుంచి గాంధారి క్రీడా మైదానం వరకు 1.3 కి.మీ. తారు రోడ్డు - రూ.1.50 కోట్లు.
- అర్గొండలో గోదాము వరకు 2.2 కి.మీ. తారు రోడ్డు - రూ.2.50 కోట్లు.

ప్రతిపాదనలను పరిశీలించి, త్వరగా నిధులు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జీనుగురాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

**-250 మందికి పైగా వైద్య పరీక్షలు.. అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ**







**దేవరకద్ర ఆగస్టు 29 మహాప్రభ**
జీనుగురాల: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జీనుగురాల గ్రామంలో ఎస్‌వీఎస్ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ భరత్ నందన్ రెడ్డి సహకారంతో, గ్రామ సర్పంచ్ కే. నాగమ్మ--సాయులు, ఉప సర్పంచ్ నరహరి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌వీఎస్ హాస్పిటల్‌కు చెందిన వివిధ విభాగాల వైద్యులు గ్రామ ప్రజలకు విస్తృతంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.
సుమారు 250 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు, దంత సమస్యలు, చర్మవ్యాధులు, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సూచనలు అందించారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే నిజమైన గ్రామాభివృద్ధికి పునాది అని, భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ఎస్‌వీఎస్ హాస్పిటల్ వైద్య బృందానికి, డాక్టర్ భరత్ నందన్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట





**-ప్రజా సమస్యలు, హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**-దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ ఆగస్టు29 ( మహా ప్రభ)**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న వారం రోజుల పోరుబాటను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.......ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ, వెయ్యి రోజులు గడిచినా అమలు కాని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను ప్రజల ముందుంచి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 2 -- ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు
నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు నిర్వహించాలి. 420 హామీల మోసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ భారీ ఫ్లెక్సీలు ప్రదర్శించడంతో పాటు, ప్రజలకు బాకీ ఉన్న హామీలను వివరిస్తూ 'బాకీ కార్డులు' ఇంటింటికీ పంపిణీ చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.

సెప్టెంబర్ 3 -- వ్యవసాయ విధ్వంసంపై రైతు సదస్సులు
అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు నిర్వహించి సాగునీరు, విద్యుత్, యూరియా, రైతు బీమా తదితర సమస్యలపై రైతులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌లో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యపై కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 4 -- మహిళలు, వికలాంగులతో ప్రత్యేక సదస్సులు
మహిళలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రత్యేక సదస్సులు నిర్వహించాలి. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. హామీలు అమలు చేయని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

సెప్టెంబర్ 5 -- విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు
నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు నిర్వహించి ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, సింగరేణి ప్రాంతాల్లో ప్రత్యేక నిరసన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 6 -- నగర, గ్రామీణ సమస్యలపై నిరసనలు
హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి తాగునీరు, వీధిదీపాలు, ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పల్లెల సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 7 -- ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాలు
ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు సమర్పించాలని, 420 హామీల అమలులో వైఫల్యంపై జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదులు అందజేయాలని సూచించారు.

సెప్టెంబర్ 8 -- పోరుబాటపై ప్రెస్‌మీట్లు
వారం రోజుల పాటు నిర్వహించిన పోరుబాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్థ పాలన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఉందని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే పోరుబాటలో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,పి.ఎ.సి.ఎస్. చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మాజీ మండలాల అధ్యక్షులు టివి. ఎన్. రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రమావత్ దాస్రూ నాయక్,చింతపల్లి సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్,కేసాని లింగా రెడ్డి, ముత్యాల సర్వయ్య,రెటీనేని ముత్యపు రావు, జార్పుల లోక్య నాయక్, మునగాల అంజి రెడ్డి,మారం రవీందర్ రెడ్డి, నీల రవికుమార్, మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కేతావత్ రవీందర్,సర్పంచులు,కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి**

**దేవరకొండ డివిజన్ ఆగస్టు 29 (మహాప్రభ)**
దేవరకొండ నల్గొండ జిల్లా గుడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గుడిపల్లి గ్రామ రేషన్ డీలర్ పడాల సాయికుమార్ మొదటి కార్డు గోలి చిన్న రాములుకి ఇవ్వడం జరిగింది గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2026న రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిజిటల్ స్మార్ట్ రేషన్ ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఈవిడత లో మొత్తం3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల కార్డులు ఏటీఎం సైజులో యువర్ కోడ్ తో కూడిన ఆధ్యాత్మిక స్మార్ట్ కార్డులను అందజేస్తున్నారు అందులో భాగంగా గుడిపల్లి రేషన్ షాప్ కి సంబంధించి 976 కార్డులను గుడిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ డీలర్ సాయికుమార్ అందించడం జరిగింది అధిక భద్రతా ఫీచర్లు నకిలీలను



అరికట్టడానికి ఈ కార్డులలో హోలోగ్రామ్ ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ .కోడ్. వాటర్‌మార్క్ యూవీ లోగోతో పాటు మొత్తం 9 రకాల ఆధునిక భద్రతా ఫీచర్లు పొందుపరిచారు క్యూఆర్ కోడ్ విధానం కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కుటుంబానికి సంబంధించిన పూర్తి రేషన్ వివరాలు క్షణాల్లో లభిస్తాయి ఉచిత పంపిణీ ఈ స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది లబ్ధిదారుల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయరు ఉచిత సన్నబియ్యం అర్హులైన పేద కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున వంద శాతం ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు ప్రభుత్వం పేదల పట్ల దూర దృష్టితో ఆలోచనల భాగంగా ఈ స్మార్ట్ కార్డులు అందించడం. జరుగుతుందని సర్పంచ్ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీను వార్డు సభ్యులు కత్తుల రమేష్ బోడ నాగరాజు ఎర్ర వంశీకృష్ణ గణపురం రాధిక యాదగిరి వొటెపు శ్రీను మాజీ ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు గణపురం సైదులు పోలే వెంకట్ మర్రి కృష్ణయ్య గణపురం యాదయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి






**- సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు 'బాకీ కార్డుల'తో నిరసనలు..**


**దేవరకద్ర ఆగస్టు 29 మహాప్రభ**
దేవరకద్రలో కార్యక్రమాలను విజయవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
భూత్పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు 'బాకీ కార్డుల'తో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని, రాబోయే నిరసన కార్యక్రమాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో జరిగిన జాప్యం, ప్రభుత్వ పాలనా వైఫల్యాలను 'బాకీ కార్డుల' ద్వారా ప్రజలకు వివరించేలా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. ప్రతి మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ నిరసన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.
కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, హామీల అమలుపై వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. దేవరకద్ర నియోజకవర్గంలో చేపట్టబోయే వారం రోజుల నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**దేవరకొండ ఆగస్టు 29( మహాప్రభ )**
స్థానిక మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), దేవరకొండలో తెలుగు విభాగం నుండి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా "తెలుగు భాషా దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ తెలుగు విభాగాధిపతి జి.కోటయ్య మాట్లాడుతూ తెలుగు భాష అనేది కేవలం భావాన్ని వ్యక్తపరిచేది మాత్రమే కాదని అది మన చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, మన తల్లిదండ్రుల జ్ఞాపకాలు, తెలుగు నేల మట్టి వాసన ఇలా అన్నింటితో పెనవేసుకొని ఉంటుందని కాబట్టి మన మూలాలను మర్చిపోకుండా మన భాషను మనం కాపాడుకుంటూ ఇతర భాషలలో జ్ఞానాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి. లింగారెడ్డి, నాగేందర్, ఎ.శ్రీను, శివకృష్ణ, సిహెచ్.శ్రీనివాస్, నర్మదా దేవి తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నల్గొండ జిల్లా కొండమల్లే పల్లి క్రషర్ మిల్ సమీపంలో గుట్టలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం.



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 29 (మహాప్రభ)**
దేవరకొండ నల్గొండ జిల్లా. కొండమల్లేపల్లి గ్రామపంచా తి పరిధిలో క్రషర్ మిల్లు సమీపంలో గుట్టల్లో గుర్తు తెలియని వ్యక్తి వృత్త దేవం అనుమాన స్పద స్థితిలో వృత్త దేవం గుర్తింపు మృతదేహం వద్ద ఇంజెక్షన్ సూది, కాలిపోయిన దుస్తువులు.నిప్పంటించుకొని ఆత్మహత్య. చేసుకున్నాడా..? లేక ఎవరైనా హత్య చేసి నిప్పంటించారా.?పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు... క్రషర్ మిల్ సిబ్బంది సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు... మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు...

# రామావత్ దుల్లి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 29 (మహాప్రభ)**
చందంపేట మండలం బొల్లారం గ్రామ పంచాయతీ కి చెందిన రామావత్ దుల్లి శనివారం.అకస్మాత్తుగా మరణించారు వారి. కుటుంబ సభ్యులు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజక వర్గ నాయకులు వడ్త్య రమేష్ రూ.10000టపది వేల రూపాయలుఊ ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ కార్యక్రమం బిఆర్ఎస్ బొల్లారం నాయకులు నేనావత్ నరసింహ నాయక్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేనావత్ నరసింహ నాయక్ మాతృ వార్డు సభ్యులు లోక్య నాయక్ ,నేనావత్ జాందార్ నాయక్, మాతృ నాయక్, రక్య నాయక్, తిరుపతి నాయక్ ,నరసింహ, నరేందర్ ,పాండు ,రాజేందర్ ,రాజేష్, తదితరులు ఉన్నారు

## ఛలో సెక్రటరియేట్ కార్యక్రమం జయప్రదం చేయండి

**-మాలమహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల**



**తూప్రాన్ ఆగస్టు 29,(మహాప్రభ)**
మెదక్ జిల్లా మాలమహానాడు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో కరపత్రం విడుదల విడుదల చేశారు.ప్రభుత్వం విద్య ఉద్యోగ అవకాశాల్లో మాలలకు జరుగుతున్న అన్యాయం పై అధ్యయనం చేసి రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని సూచించారు.ప్రభుత్వం మాలలకు న్యాయం చేకూర్చాలనే డిమాండ్ తో ఛలో సెక్రెటేరియట్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మాలలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల అశోక్ కుమార్,మెదక్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ మన్నే భాను ప్రసాద్,తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ భైరం సత్యలింగం,మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్,మాల మహానాడు నాయకులు కొరబోయిన ప్రవీణ్,ఏర్పుల సాయి ప్రసాద్,సామల అనిల్,మన్నే రవీందర్,ఎల్లం,రాము తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ 9వ వార్డులో అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ కు ఫిర్యాదు



**మెదక్ ఆగస్టు 29,(మహాప్రభ)**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ తొమ్మిదవ వార్డులో నిబంధనలు అతిక్రమించి సెట్ బ్యాక్ ఇవ్వకుండా రెడ్డి సంఘం నిర్మాణం చేస్తున్నారని వెంటనే అట్టి నిర్మాణాన్ని ఆపి కాలనీవాసులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లెబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... తొమ్మిదవ వార్డులో జరుగుతున్న రెడ్డి సంఘం నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కు వ్రాతపూర్వకంగా కాలనీవాసులు ఫిర్యాదు చేశారని దీనికి స్పందించిన టీపీవో ప్రణూతి నిర్మిత స్థలాన్ని పరిశీలించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇదే అదనుగా భావించి నిర్వాహకులు సంఘం నిర్మాణం వేగవంతం చేశారని పేర్కొన్నారు. కాలనీ కార్నర్ మధ్యన బవనం నిర్మించడం వల్ల రోడు ఇరుకుగా మారి హేవి వేహికలు రావడానికి ఇబ్బంది గా మారి ప్రమాదలు జరిగే అవకాశలు ఉన్నాయి. ఇప్పటికైన బవన నిర్మాణదారులు 30 పీట్ల రోడు వీడిచి పేట్టు సేటు బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టాలని ఇట్టి సామూహిక నిర్మాణం చేపట్టడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలేత్తుతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి సెట్ బ్యాక్ ఇవ్వకుండా చేపట్టిన ఇట్టి నిర్మాణాన్ని ఆపివేయాలని పేర్కొన్నారు. అదికారులు తక్షణమే అధికారులు స్పందించి చర్య తీసుకోవాలి. స్థానికల డిమాండ్ ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ తొమ్మిదవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పేట్ సంగంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తిని చాటిన విద్యార్థులు**



**గాంధారి ఆగస్ట్ 29 (మహాప్రభ)**
భారతదేశానికి ఒలింపిక్ లో బంగారు పతకం అందించిన అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవాన్ని గాంధారి మండలం పెట్ సంగెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేట్ సంగంలో ఘనంగా నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.
ఉదయం నుండి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. బాలబాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహించి, ధ్యాన్ చంద్ దేశానికి అందించిన క్రీడా స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు.
ఆగస్టు 29 భారత హాకీ చరిత్రలో ఒక గొప్ప క్రీడా దిగ్గజం పుట్టిన రోజు అని, ఈ రోజును జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు. భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, ఆరోగ్యంగా, క్రమశిక్షణతో జీవించాలనేదే ఈ రోజు ఇచ్చే సందేశమని తెలిపారు. క్రీడలు గెలుపుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, టీమ్ వర్క్, ఆత్మవిశ్వాసాన్ని నేర్పిస్తాయని అన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్ లో జన్మించారని, భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి 1928, 1932, 1936లో బంగారు పతకాలు అందించారని గుర్తు చేశారు. 1956లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ ప్రదానం చేసిందని తెలిపారు. ఆయన పుట్టిన రోజున దేశవ్యాప్తంగా క్రీడా దినోత్సవం జరుపుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్ మాస్టర్ రవికుమార్, సత్యభూషణ్, గోవర్ధన్, జైపాల్, గీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షల విలువైన బ్యాగు మరిచిన ప్రయాణికురాలు

**-వెతికి పట్టుకుని అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది**




**రామాయంపేట ఆగస్టు 29 మహాప్రభ**
రామయంపేట బస్టాండ్ కంట్రోలర్ వెంటనే బస్సులు తనిఖీ చేసి అందులో నుండి 5 లక్షల విలువైన బ్యాగుపట్టుకొని బాధితురాలికి అప్పచెప్పారు
కథనం ప్రకారం బాధితురాలు జూబ్లీ నుండి కామారెడ్డి వెళ్లాల్సి ఉండే రామాయంపేట పట్టణానికి బస్సు చేరుకోవడంతో బాయతరాలు హడావుడిలో బ్యాగు మరచి దిగినది, బ్యాగు గుర్తు రాగానే, వెంటనే మెదక్ డిపో మేనేజర్ పరమేశ్వరి గారికి తెలపడంతో ఆమె స్పందించి వెంటనే రామంపేట కంట్రోల్లో నాగరాజుకు సమాచారం ఇచ్చారు ఆయన వెంటనే బస్సు తనిఖీ చేశారు చేశారు అందులో బ్యాగు ఉండడంతో ఆ బ్యాగును వారికి అప్ప చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు వెంటనే ఆ యొక్క బ్యాగును ఆమెకు అప్పచెప్పారు ఆ యొక్క బ్యాగు కామారెడ్డికి చెందిన లక్ష్మీ ప్రవీణ్ కుమార్ అప్పచెప్పారు, వారు మెదక్ డిపో మేనేజర్ పరమేశ్వరి మరియు రామాయపేట కంట్రోల్ నాగరాజు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## నాంపల్లిలో ఎస్ఐఆర్ రీ-సర్వే గ్రామసభ నిర్వహణ



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 29 (మహాప్రభ).**
నాంపల్లిమండల పరిధిలోని నాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పోలింగ్ స్టేషన్ నంబర్ 324 పరిధిలో సమగ్ర భూ సర్వే గ్రామసభను శనివారం అధికారులు నిర్వహించారు. గ్రామంలోని రైతులు, భూ యజమానుల సమక్షంలో నిర్వహించిన ఈ సభలో సర్వే రికార్డులను పరిశీలించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ, సర్వే అధికారులు మాట్లాడుతూ.. సరిహద్దు తగాదాలు, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే ప్రభుత్వం పారదర్శకంగా రీ-సర్వే ప్రక్రియను తహసిల్దార్ అంబటి ఆంజనేయులు చేపడుతోందని తెలిపారు. సర్వే వివరాలపై భూ యజమానుల నుంచి అభ్యంతరాలు, వినతులు స్వీకరించారు. రికార్డుల్లో ఏవైనా తప్పులుంటే ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామ రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డుపై రణభేరి - 7 రోజుల్లో పనులు మొదలుపెట్టాలని పద్మా దేవేందర్ రెడ్డి అల్టిమేటం

**నందగోకుల్ నుంచి చెల్మెడ కమాన్ వరకు 8 కి.మీ భారీ పాదయాత్ర**



**రామాయంపేట ఆగస్టు 29 మహాప్రభ**
నందగోకుల్-నస్కల్-చెల్మెడ కమాన్ రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం BRS ఆధ్వర్యంలో పాదయాత్ర నిలిచిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నందగోకుల్ హనుమాన్ ఆలయం నుంచి చెల్మెడ కమాన్ వరకు 8 కి.మీ మేర భారీ పాదయాత్ర చేపట్టారు. పద్మా దేవేందర్ రెడ్డి ఫైర్- గత BRS ప్రభుత్వంలోనే ఈ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి.
- కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించకపోవడం, స్థానిక ప్రజాప్రతినిధుల కమీషన్ల వ్యవహారమే పనులు ఆగిపోవడానికి కారణం.
- రోడ్డుపై గుంతలు, బురదతో వర్షాకాలంలో ఆర్టీసీ బస్సులు, అంబులెన్సులు కూడా వెళ్లలేని పరిస్థితి.

**7 రోజుల డెడ్‌లైన్**
వారం రోజుల్లో పనులు మొదలుపెట్టకపోతే నందగోకుల్, నస్కల్, చెల్మెడ ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, రామాయంపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, లావణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు జితేందర్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాగి ఉమామహేశ్వర్ హస్నావుద్దిన్, మధుకర్ బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన హనుమాన్ ఆలయాలకు పూర్వ వైభవం

**-శ్రావణమాసం పురస్కరించుకొని సింధూర చందన కార్యక్రమం**
**-సర్పంచ్ పావని నరేందర్ గౌడ్**

**పాపన్నపేట, ఆగస్టు 29 (మహాప్రభ )**
శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పాపన్నపేట గ్రామంలో వెలిసిన ప్రతి ఒక్క పురాతన, నిరుపయోగంగా ఉన్న హనుమాన్ దేవాలయాలన్నింటికి సింధూర చందన కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామం పూజారులు గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ గారు నిర్ణయించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, గ్రామంలో పాడిపంటలు, పశువులు అభివృద్ధి చెందాలని, గత కొన్ని నీళ్లుగా నిరుపయోగంగా పాడుబడిన స్థితిలో ఉన్న



ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలన్నింటికీ ఈ సింధూర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి శ్రావణ మాసంలో ఏ యొక్క పురాతన ఆలయాన్ని మర్చిపోకుండా ప్రతి ఆలయానికి సింధూర అలంకరణ చేసేలా పూజారులతో మాట్లాడి సర్పంచ్ గారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ దేవుళ్లను మర్చిపోతే గ్రామానికి అరిష్టం పాడుబడిన ప్రతి హనుమాన్ ఆలయానికి సింధూరం పూసి, దీపం వెలిగిస్తే ఆంజనేయస్వామి ఆశీస్సులతో మన గ్రామం సుభిక్షంగా ఉండాలని ఇది కేవలం పూజ మాత్రమే కాదు, మన సంస్కృతిని, మన పురాతన ఆలయాలను కాపాడుకునే బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, రాజకీయ నాయకులు, యువకులు, ఆంజనేయ స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఆర్థిక సాయంతో భరోసా

**ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ.. ప్రతి కుటుంబానికి అండగా భాస్కర్ రెడ్డి**

**ఆగస్టు 29 మహాప్రభ చిన్నచింతకుంట**
కష్టం వచ్చిన వేళ నేనున్నానంటూ భరోసా కల్పించడం.. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం.. అవసరమైన సమయంలో ఆర్థిక చేయూతనందించడం.. ఇదే ప్రజాసేవకు నిజమైన అర్థమని చాటుతూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కుటుంబం ప్రజల సంక్షేమానికి తోడుగా నిలుస్తోంది. చిన్నచింతకుంట మండలం ఎద్దులపురం గ్రామంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే సోదరుడు శ్రీ జి. భాస్కర్ రెడ్డి పరామర్శించారు. ఆయా కుటుంబాల పరిస్థితులను ఆప్యాయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నారు. దేవరకద్ర



ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్న ఆదేశాల మేరకు అవసరంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడం కేవలం సహాయం చేయడం మాత్రమే కాదని.. వారికి మనోధైర్యాన్ని కల్పించి, తాము ఒంటరిగా లేమనే నమ్మకాన్ని కలిగించడమే నిజమైన మానవత్వమని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ అవసరమైన సమయంలో చేతనైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసాగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను స్వయంగా పరామర్శించి, వారి పరిస్థితులను తెలుసుకుని ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండ రెడ్డి, ఉప్ప అధ్యక్షుడు రాజు గౌడ్, అంజన గౌడ్, శ్రీనివాసులు గౌడ్, లక్ష్మణ్, మాసన, నరసింహ గౌడ్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

**-మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జిల్లా -29ఆగస్ట్ (మహాప్రభ ).**
5 కిలోమీటర్ల రన్నింగ్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసిన క్రీడాకారులు , క్రీడాభిమానులలో స్ఫూర్తిని మెదక్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ ఉత్సాహన్ని నింపారన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని వెల్కమ్ బోర్డు చౌరస్తా నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు పురుషులకు ఐదు కిలోమీటర్ల రన్నింగ్, అలాగే మెదక్ కొత్త బస్టాండ్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. మన మెదక్ జిల్లాలో జాతీయ క్రీడ



దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. క్రీడాకారుల విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. . క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడ లభిస్తాయి అన్నారు. అనంతరం ధ్యాన్చంద్ చౌరస్తా వద్ద ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్ , స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ శివ,డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ మహేష్, ,పాల్గొని ధ్యాన్చంద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం క్రీడాకారులు క్రీడాభిమాను ఉద్దేశించి వక్తలు తమ సందేశాలను వినిపించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, సమష్టి తత్వం పెంపొందించడమే లక్ష్యంగా పురుషులకు ఐదు కిలోమీటర్ల, బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదగా మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి నాగరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆనందం,ఫుట్బాల్ కోచ్ వినయ్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భారీగా తగ్గిన బంగారం ధరలు



**హైదరాబాద్:**
బంగారం ధరలు శనివారం భారీగా తగ్గాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,890 తగ్గి రూ.1,58,240కి చేరింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.2,650 తగ్గి రూ.1,45,050 వద్ద కొనసాగుతోంది. మరోవైపు వెండి ధర మాత్రం స్థిరంగా ఉంది. కిలో వెండి ధర రూ.2,65,000 వద్ద ఎలాంటి మార్పు లేకుండా కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు తదితర అంశాల ప్రభావంతో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటుంటాయి. బంగారం ధరలు ఒక్కరోజే భారీగా తగ్గడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభించింది. రానున్న రోజుల్లో ధరలు మరింత తగ్గుతాయా? లేదా మళ్లీ పెరుగుతాయా? అన్నదానిపై మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతాలను బట్టి బంగారం, వెండి ధరల్లో స్వల్ప తేడాలు ఉండే అవకాశం ఉంది. ఆభరణాల కొనుగోలు సమయంలో జీఎస్టీ, తయారీ చార్జీలు అదనంగా వర్తిస్తాయి.

## ఎయిర్‌టెల్, జియోలకు భారీగా పెరిగిన కొత్త కస్టమర్లు


న్యూఢిల్లీ:
దేశీయ టెలికాం రంగంలో ఎయిర్‌టెల్, జియో సంస్థలు కొత్త కస్టమర్లను భారీగా ఆకర్షించాయి. ఈ ఏడాది జులైలో భారతీ ఎయిర్‌టెల్ 26.88 లక్షల మంది కొత్త వైర్‌లెస్ వినియోగదారులను సొంతం చేసుకోగా, రిలయన్స్ జియో 24.46 లక్షల మంది కొత్త యూజర్లను చేర్చుకుంది. టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. జులైలో దేశవ్యాప్తంగా వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 55.38 లక్షలు పెరిగింది. దీంతో మొత్తం వైర్‌లెస్ యూజర్ల సంఖ్య 128.23 కోట్ల నుంచి 128.79 కోట్లకు చేరింది. ఎయిర్‌టెల్ మొత్తం మొబైల్ వినియోగదారుల సంఖ్య 48.94 కోట్లకు, జియో యూజర్ల సంఖ్య 50.60 కోట్లకు పెరిగింది. మరోవైపు వోడాఫోన్ ఐడియా కూడా జులైలో 2.40 లక్షల మంది కొత్త వినియోగదారులను చేర్చుకుంది. దీంతో ఆ సంస్థ మొత్తం యూజర్ల సంఖ్య 19.90 కోట్లకు చేరింది. దేశంలో మొబైల్ వినియోగం విస్తరిస్తుండటంతో టెలికాం సంస్థల మధ్య పోటీ మరింత పెరుగుతోంది.




## సెప్టెంబర్ 1 నుంచి మారనున్న రూల్స్

న్యూఢిల్లీ
సెప్టెంబర్ 1 నుంచి దేశ ప్రజలపై ప్రభావం చూపే పలు కీలక నిబంధనలు మారనున్నాయి. ఎల్‌పీజీ గ్యాస్, బ్యాంకింగ్, ఆదాయపు పన్ను, అంతర్జాతీయ ప్రయాణాలకు సంబంధించి ఈ మార్పులు ఉండనున్నాయి. ఎల్‌పీజీ వినియోగదారుల ఈకేవైసీకి సంబంధించిన గడువు ఆగస్టు 31తో ముగియనుంది. అలాగే సెప్టెంబర్‌లో గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. రూ.3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించిన వడ్డీ రేట్లలో మార్పులు జరగనున్నాయి. సవరించిన వడ్డీ రేట్ల వివరాలను బ్యాంకులు ఉదయం 10.10 గంటల్లోపు తమ వెబ్‌సైట్లలో పొందుపర్చాల్సి ఉంటుంది. మరోవైపు అంతర్జాతీయ ప్రయాణికులకు సెప్టెంబర్ 1 నుంచి కొత్త విధానం అమల్లోకి రానుంది. బోర్డింగ్ పాస్‌పై స్టాంప్ వేయించుకోవాల్సిన అవసరం ఉండదు. దీంతో విమానాశ్రయాల్లో ప్రయాణ ప్రక్రియ



మరింత సులభతరం కానుంది. అలాగే ఆదాయపు పన్ను రిటర్నులు (ఐటీఆర్) దాఖలు చేసేందుకు ఇచ్చిన గడువు కూడా ఆగస్టు 31తో ముగియనుంది. గడువులోగా ఐటీఆర్ దాఖలు చేయని వారు ఆలస్యంగా రిటర్నులు సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న మార్పులను ప్రజలు ముందుగానే తెలుసుకోవడం అవసరం.

# స్పోర్ట్స్

## దక్షిణాఫ్రికాకు ఘోర పరాభవం..
## పసికూన చేతిలో రెండోసారి చిత్తు..!

**-సౌతాఫ్రికాపై నమీబియా సంచలన విజయం**
**-18 పరుగుల తేడాతో ప్రొటీస్ జట్టు ఓటమి**
**-డెవాల్డ్ బ్రెవిస్ (75) పోరాటం వృథా**

ప్రపంచ క్రికెట్‌లో దక్షిణాఫ్రికాకు ఘోర పరాభవం ఎదురైంది. జింబాబ్వే, నమీబియాతో జరుగుతున్న ట్రై సిరీస్ తొలి మ్యాచులో ఆ జట్టు పరాజయం పాలైంది. పసికూన నమీబియా చేతిలో ప్రొటీస్ టీమ్.. ఓటమి చవిచూసింది. శుక్రవారం నమీబియాలో జరిగిన ఈ మ్యాచులో దక్షిణాఫ్రికా జట్టు 18 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో ట్రై సిరీస్‌ను ఓటమితో ప్రారంభించింది. ట్రై-సిరీస్ తొలి మ్యాచ్‌లో నమీబియా అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన నమీబియాకు ఓపెనర్లు యన్ ఫ్రైలింక్, లౌరెన్ స్టీన్‌కాంప్ శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కలిసి ఏకంగా 84 పరుగులు జోడించారు. స్టీన్‌కాంప్ 29 బంతుల్లో 41 పరుగులు చేసి ఔట్ కాగా, ఫ్రైలింక్ 38 బంతుల్లో 60 పరుగులు సాధించి జట్టుకు మంచి పునాది వేశాడు. ఒక దశలో 13 ఓవర్లకు 116/2తో 180 ప్లస్ స్కోరు దిశగా సాగిన నమీబియాను సౌతాఫ్రికా బౌలర్లు దెబ్బతీశారు. చివరకు నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఆరంభంలోనే భారీ షాక్‌లు తగిలాయి. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయి 39/3తో తీవ్ర ఒత్తిడిలో పడింది. అయితే యంగ్ సెన్సేషన్ డెవాల్డ్ బ్రెవిస్ అద్భుత పోరాటంతో జట్టును రేసులో నిలిపాడు. హెల్మెట్‌కు బంతి తగిలినా వెనక్కి తగ్గకుండా,





నమీబియా స్పిన్నర్ షోల్ట్జ్ బౌలింగ్‌లో మైదానం వెలుపలికి భారీ సిక్సర్ బాదాడు. 50 బంతుల్లో 75 పరుగులు చేసిన బ్రెవిస్, డెబ్యూ ప్లేయర్ దువాన్ జాన్సెన్‌తో కలిసి జట్టును విజయం వైపు నడిపించాడు.కానీ చివర్లో నమీబియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. నమీబియా ఫాస్ట్ బౌలర్ రూబెన్ ట్రంపెల్‌మ్యాన్ 18వ ఓవర్‌లో బ్రెవిస్‌ను ఔట్ చేయడంతో సౌతాఫ్రికా ఆశలు ఆవిరయ్యాయి. చివరి ఓవర్‌లో 28 పరుగులు కావాల్సి ఉండగా జేజే స్మిత్ కేవలం 9 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు తీశాడు. దీంతో సౌతాఫ్రికా 145/9కే పరిమితమై 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 10 నెలల వ్యవధిలోనే సౌతాఫ్రికాపై నమీబియాకి ఇది రెండో సంచలన విజయం కావడం విశేషం. గతేడాది అక్టోబర్‌లోనూ నమీబియా 4 వికెట్ల తేడాతో సౌతాఫ్రికాపై గెలుపొందింది.

## నీరజ్ చోప్రా మడిమకు గాయం..

### ఆసియా గేమ్స్‌కు దూరం

న్యూఢిల్లీ:
జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా కు గాయమైంది. కాలి మడిమ వద్ద గాయమైనట్లు అతను పేర్కొన్నాడు. దీంతో వచ్చే నెలలో జరగనున్న ఆసియా క్రిడలకు నీరజ్ దూరం కానున్నాడు. రెండు సార్లు ఒలింపిక్ మెడల్ గెలిచిన నీరజ్ .. ఈసారి ఆసియా క్రీడలకు లేకపోవడం భారత బృందానికి నిరాశే అవుతుంది. తన గాయం నుంచి నీరజ్... సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. లౌసానే డైమండ్ లీగ్ తర్వాత ప్రాక్టీస్ సమయంలో మడిమకు లింగమెంట్ టియర్ అయినట్లు అతను తెలిపాడు. చాన్నాళ్ల తర్వాత మళ్లీ మూమెంటం వచ్చినట్లు భావించానని, లౌసానేలో సీజన్ బెస్ట్ త్రో వేయాలని భావించనన్నారు. అయితే ట్రైనింగ్ సమయంలో మడిమ గాయమైందని, డాక్టర్లు, తన టీమ్‌తో చర్చించిన తర్వాత ఇక ఈ సీజన్ నుంచి తప్పుకోవాలని డిసైడ్ అయినట్లు చెప్పాడు.ఇది నిరాశ




కలిగించే అంశమే కానీ, క్రీడల్లో ఇదంతా భాగమే అన్నారు. రికవరీపైనే ఇప్పుడు తాను ఫోకస్ పెట్టినట్లు నీరజ్ చెప్పారు. మరింత దృఢంగా మళ్లీ రానున్నట్లు తెలిపాడు. ఈ సీజన్ మొత్తం దూరం కావడం అంటే, అతను డైమండ్ లీగ్ ఫైనల్ కూడా మిస్‌కానున్నాడు. వాస్తవానికి ఆ మీట్‌కు అతను క్వాలిఫై అయ్యాడు. ఇక ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభంకానున్నాయి.

## ఆసియా గేమ్స్‌లో క్రికెటర్లకు వసతి కష్టాలు..
## ఓడలు, టెంట్లలో బస..!

**ఆసియా గేమ్స్‌లో క్రికెటర్లకు వసతి కష్టాలు**
**ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న జట్లు**
**ప్రధాన జట్టుతో బరిలోకి దిగుతున్న భారత్**



జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరగనున్న 20వ ఆసియా క్రీడలు 2026లో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణపై ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ప్రధాన సభ్య దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బ్యాంకాక్‌లో జరిగిన ఏసీసీ సమావేశంలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ వంటి ప్రధాన టెస్టు హోదా కలిగిన జట్లు వేదికలు, వసతి సౌకర్యాల నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. స్టార్ ప్లేయర్లు పాల్గొనే ఈ ఈవెంట్‌లో కనీస ప్రమాణాలు పాటించకపోవడంపై తీవ్ర చర్చ నడుస్తోంది.ఆటగాళ్లకు బస కల్పించే విషయంలో జపాన్ నిర్వాహకులు మూడు వింత ఆప్షన్లు ఇచ్చారని సమాచారం. నివేదికల ప్రకారం, వేరే నగరంలో ఉంటూ బుల్లెట్ రైలులో మైదానానికి రావడం, లేదా సమీపంలో నిలిపి ఉంచిన ఓడ (షిప్)లో బస చేయడం, లేదంటే టెంట్లలో ఉండటం! అంతర్జాతీయ స్టార్లకు ఇవి ఎంతమాత్రం తగినవి కావనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇతర క్రీడా సమాఖ్యలు ముందుగానే హోటళ్లను బుక్ చేసుకోగా, పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ నేతృత్వంలోని ఏసీసీ తీవ్రంగా అలసత్వం వహించి హోటళ్లు బుక్ చేయడంలో విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రౌండ్ సౌకర్యాల విషయానికొస్తే, నిస్షిన్ సిటీలోని ఒక స్పోర్ట్స్ పార్క్‌ను తాత్కాలికంగా క్రికెట్ మైదానంగా మార్చారు. సరైన డ్రెస్సింగ్ రూమ్‌లు కూడా లేని ఈ వేదిక అసోసియేట్ దేశాల మైదానాలను తలపిస్తోంది. ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా ఈ మైదానం పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని, ఏసీసీ, ఐసీసీ బృందాలు పనిచేస్తున్నాయనిసోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా మైదాన పరిస్థితులను పరిశీలించేందుకు బీసీసీఐ నుంచి ఒక అధికారి జపాన్ వెళ్లనున్నట్లు సమాచారం. ఏర్పాట్లపై అసంతృప్తితో బీసీసీఐ బి-టీమ్‌ను పంపనుందని ప్రచారం జరిగింది. కానీ బీసీసీఐ మాత్రం తమ ఫుల్ స్ట్రెంగ్త్ జట్లను ఆసియా గేమ్‌లకు పంపుతోందని సమచారం. శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో పురుషుల జట్టు, హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో మహిళల జట్టు స్వర్ణ పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాయి. సెప్టెంబర్ 17 నుంచి ప్రారంభమయ్యే ఈ టీ20 టోర్నీలో మహిళల ఫైనల్ సెప్టెంబర్ 22న, పురుషుల గోల్డ్ మెడల్ మ్యాచ్ అక్టోబర్ 3న జరగనున్నాయి.

**ఏషియన్ గేమ్స్‌కు భారత పురుషుల జట్టు..**
శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీశ్ రెడ్డి, బుమ్రా, శాంసన్, అక్షర్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, సుందర్, అర్షదీప్ సింగ్, దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ

# యూట్యూబ్‌లో దూసుకుపోతున్న సుమంత్ 'మహేంద్రగిరి వారాహి' ట్రైలర్

టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు.పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.






## కియారా అద్వానీ హాట్ బాంబ్..

# ఆ హీరో అంటే పిచ్చి.. అతనితో మూవీ డేట్‌కు వెళ్తా..!

## -ఓపెన్‌గా చెప్పిన మీనాక్షి



టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతోంది పంజాబీ ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 'హిట్ 2', 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', అనగనగా ఒక రాజు వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంటూ ఇండస్ట్రీలో 'లక్కీ ఛామ్'గా మారిపోయింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్‌లోనూ విజయ్ దళపతి సరసన నటించి అక్కడి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆచి తూచి సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. కాగా గతంలో ఈ ముద్దుగుమ్మ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో.. "ఒకవేళ మీరు సినీ పరిశ్రమకు చెందిన ఏ హీరోతోనైనా 'మూవీ డేట్' (సినిమాకు వెళ్లడం) కి వెళ్లాల్సి వస్తే.. ఎవరిని ఎంచుకుంటారు?" అని యాంకర్ అడగ్గా ఆసక్తికర సమాధానం చెప్పింది.ఆ ప్రశ్నకు మీనాక్షి ఏమాత్రం తడుముకోకుండా, ఎంతో ఉత్సాహంగా కోలీవుడ్ స్టార్ హీరో శింబు పేరును చెప్పింది. "నేను మూవీ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఖచ్చితంగా శింబు సార్‌తోనే వెళ్తాను" అంటూ చాలా ఎగ్జైటింగ్‌గా సమాధానం ఇచ్చింది. శింబు స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన నటన అంటే తనకు చాలా ఇష్టమని ఈ బ్యూటీ పేర్కొంది. శింబుపై మీనాక్షి చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.గతంలో శింబు, మీనాక్షి ప్రేమలో ఉన్నారంటూ వార్తలు వచ్చాయి. కానీ దీని పై ఇద్దరూ స్పందించలేదు. అయితే ఇప్పుడు శింబుతోమూవీ డేట్‌కువెళ్తా అని మీనాక్షి చెప్పడంతో ఫ్యాన్స్ అవాక్‌అవుతున్నారు . ముఖ్యంగా శింబు అభిమానులు ఈ వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఇద్దరి కాంబినేషన్‌లో ఒక సినిమా వస్తే చూడాలని ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, ప్రస్తుతం కోలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం... దర్శకుడు అశ్వత్ మరిముత్తు నేతృత్వంలో శింబు నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'రు= 49' లో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసినట్లు టాక్ నడుస్తోంది.

# కింగ్ 100 గ్లింప్స్ విడుదల..

## పవర్ ఫుల్ డైలాగ్‌తో హీరో పరిచయం

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు కావడంతో ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు.గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ 24న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ తో తెలియజేశారు.




# టాలీవుడ్‌లో తెలంగాణ జానపదాల హోరు..

## 'రాములో రాముల, సారంగదరియా.. యెష నాగుల కట్ట' అన్నీ హిట్సే..!



తెలంగాణ సంప్రదాయాలు, ఇక్కడి పల్లెపదాలకు టాలీవుడ్ జై కొడుతోంది. మన ప్రాంతంలోని ఆచార వ్యవహారాలకు భావోద్వేగాలు జోడించిన వేణు ఎల్దండి 'బలగం' సినిమా ఎంతపెద్ద హిట్టో తెలిసిందే. ఇప్పుడు వేణు ఎల్లమ్మతో వస్తుండగా.. తెలంగాణ ఈ ప్రాంత చరిత్రతో తెరకెక్కిన 'రాజన్న', 'ఛాంపియన్' వంటి చిత్రాలు ఆదరణ పొందగా.. తెలంగాణ యాసతో వరసగా హిట్స్ అందుకున్నారు విజయ్ దేవరకొండ, సిద్ధూ జొన్నలగడ్డ. ఇదే ఒరవడికి కొనసాగింపుగా.. మన జానపదాలు ఈమధ్య వెండితెరపై ప్రభంజనం సృష్టిస్తున్నాయి.తెలంగాణ ప్రజలు మాత్రమే పాడుకునే, విని తరించే హిట్ జానపదాలను ఏరికోరి సినిమాలో పెడుతున్నారు దర్శకులు. కొన్నింటికి స్వరకర్తలు కొత్త బాణీలు కడుతుండగా.. హీరోలతో కొరియోగ్రాఫర్లు మాస్ స్టెప్పులేయిస్తున్నారు. 'లవ్ స్టోరీ' చిత్రంలో 'సారంగదరియా' సాంగ్ బ్లాక్‌బస్టరైంది. నాగచైతన్య హీరోగా, శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించి ఈ సినిమాలోని ఈ పాటకు సాయి పల్లవి నృత్యం ప్లస్ అయింది.ఇక 'అల వైకుంఠపురం'లో మంగ్లీ పాడిన రాములో రాముల పాట ఎంత హిట్టో తెలిసిందే. తెలంగాణ పదాలను, యాసను మేళవిస్తూ కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటకు.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, పూజా హెగ్డే స్టెప్పులు ఇరగదీశారనుకో. ఇప్పటికే ఈ పాట యూట్యూబ్‌లో 79 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది.మెగాస్టార్ చిరంజీవి 'భోళా శంకర్' చిత్రంలో 'నర్సపల్లి గండిలోన గంగధారి ఆడి నెమలి ఆటలకు గంగధారి' అనే జానపద లైన్స్ తీసుకున్నారు. ఈ సాంగ్‌కు చిరంజీవి, తమన్నా, కీర్తి సురేశ్ డ్యాన్స్ కుమ్మేశారు. రవితేజ 'రాజా ది గ్రేట్' సినిమాలోని 'గున్నా గున్నా మామిడి' సాంగ్ ఎంత పాపులరో తెలిసిందే. ప్రస్తుతం. నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ప్యారడైజ్' సినిమాలో 'యెష నాగుల కట్ట మీద యేసిన ఉయ్యాల' పాటను తీసుకున్నారు. తాజాగా దీనికి సంబంధించిన లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదలైంది.నాని, కీర్తి సురేశ్‌లు ఈ సాంగ్‌కు వేసిన మాస్ స్టెప్పులు.. ఈ ఫోక్ సాంగ్‌ను మరింతగా జనాల్లోకి తీసుకెళ్లడం ఖాయం. ఒకప్పుడు టేపు రికార్డర్‌లో విన్న ఈ పాటలు.. యూట్యూబ్ ఛానెళ్ల పుణ్యమాని ఈతరానికి కూడా చేరువయ్యాయి. కథను బట్టి.. ఈ ప్రాంత విశిష్టతను చాటుతున్న ఈ ఫోక్ సాంగ్స్ ట్రెండ్ సినిమా హిట్ ఫార్ములాలో భాగమైపోయింది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com